నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

శుక్రవారం | జనవరి 05, 2024 | www.navatelangana.com

పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లాలో పెండింగ్ భూసేకరణకు చర్యలు చేపట్టాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ పెండింగ్ భూ సేకరణకు వరంగల్, నర్సంపేట ఆర్డీఓలు వాసుచంద్ర, కష్ణవేణి సంబంధిత రెవెన్యూ అధికారులతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెం డింగ్ నేషనల్ హైవే ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసే కరణపై సుదీర్ఘ కాలంగా పెండింగ్ లో ఉన్న భూసేక రణపై జిల్లా అధికార యంత్రాంగం దృష్టిసారించి వేగవంతం చేయలన్నారు. ముఖ్యంగా భూసేకరణ పూర్తి చేయడానికి ప్రభుత్వం మంజూరు చేసిన జీవో నిబంధనల ఆధారంగా మూడు అంశాలను పరిగణలోకి తీసుకుని భూమిని కోల్పోతున్న రైతుల నుండి అభ్యంతరాలను పరిశీలించి చేసే విధంగా సర్వే వేగవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆల్ఇన్వన్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-రాయపర్తి



మండలంలోని పెర్కవేడు గ్రామంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో నోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ ఆధ్వర్యంలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు ఆల్ఇన్ వన్ బుక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్, హెచ్ఎం సుజన్‌తేజ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టాంగా చదివి అధిక ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. పాఠశాలకు, గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. నోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిన్నాల తారశ్రీ రాజబాబు, ఎంపీటీసీ బండి అనూష రాజబాబు, ఎస్ఎంసి చైర్మన్ పరిధుల సుధాకర్, ఉపాధ్యాయులు ప్రమోద్, వేంకటేశ్వర్లు, గోపిరాన్, రాధా. రమేష్, సమ్మయ్య మహేశ్వర్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు రంగం సిద్ధం

- **ఓటర్ల నమోదుకు ఫిబ్రవరి 6 తుది గడువు**

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీగా వున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన నేపథ్యంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఖాళీ అయిన ఈ స్థానానికి ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికలసంఘం సన్నద్ధమైంది. ఇందులో భాగంగానే పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటర్ల నమోదుకు రంగం సిద్ధంచేసింది. 2023, నవంబర్ 1వ తేదీకి మూడేళ్ల ముందు డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హతను కలిగివున్న పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం హన్మకొండ కలెక్టరేట్‌లో పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నిమిత్తం రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ గతంలో పట్టభద్రుల నియోజకవర్గంలో ఓటు హక్కు కలిగివున్నా, ప్రతి పట్టభద్రుడు మళ్లీ కొత్తగా ఓటును నమోదు చేసుకోవాలన్నారు. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాలకు చెందని పట్టభద్రులు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. ఏ మండలానికి చెందిన పట్టభద్రులు ఆ మండలంలోని తహశిల్దార్ కార్యాలయంలో సమగ్రవివరాలతోపాటు జిరాక్స్ ప్రతులతో ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని నాయబ్ తహశిల్దార్‌కు అందచేయాలన్నారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు ఫారాలు తీసుకోవచ్చన్నారు. ఇప్పటికే పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఓటుహక్కు నమోదుకు తుదిగడువు ఫిబ్రవరి 6వ తేదీ ఎన్నికల సంఘం పేర్కొంది అని చెప్పారు. పట్టభద్రులైన ప్రభుత్వ ఉద్యోగులు సంబంధిత హెచ్ఓడిల నుండి ధ్రువీకరణ చేసిన పత్రంతోపాటు ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఫిబ్రవరి 24వ తేదీన వుంటుందని, అభ్యంతరాలు తెలియచేయడానికి ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చి 14వ తేదీ వరకు గడువుందన్నారు. తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4వ తేదీన విడుదల చేయడం జరు గుతుందన్నారు.

సమావేశం అనంతరం కలెక్టర్,అదనపు కలెక్టర్‌కు రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వీట్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ, కాంగ్రెస్ ప్రతినిధి ఇవి శ్రీనివాసరావు, బిజెపి రావు అమరేందర్‌రెడ్డి, బిఎస్పీ నుండి ఎం.మణి, సిపిఐ (ఎం) నుండి గొడుగు వెంకట్, ఎఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, టిడిపి నుండి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీపై పార్టీల నజర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయ పార్టీలు ఈ ఎన్నికలపై దృష్టి సారించాయి. ఫిబ్రవరి 6వ తేదీలోపు కొత్తగా పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాల్సి వుంది. గత రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తాజా శాసనసభ ఎన్నికల్లో జనగామ నుండి 'పల్లా' ఎమ్మెల్యేగా ఎన్నికవడంతో ఎమ్మెల్సీ పదవికి ఆయన రాజీనామ చేశారు. దీంతో పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికలు నిర్వహించడానికి ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తుంది. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి తీన్మార్ మల్లన్న గట్టిపోటీనిచ్చారు. ఈ క్రమంలో ఈ ఎన్నికల్లో మరోమారు 'తీన్మార్' రంగంలోకి దిగే అవకాశాలున్నట్లు ప్రచారం జరుగుతుంది.

- **రంగంలో తీన్మార్ మల్లన్న**

ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన అభ్యర్థిత్వం ఖరారైనట్టేనని భావిస్తున్నారు. వరంగల్,నల్గొండ, ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గం ఎన్నికలపై రాజకీయ పార్టీలు దృష్టి కేంద్రీకరించాయి. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీగా గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన నేపథ్యంలో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఇప్పుడు పట్టభద్రుల నియోజకవర్గానికి ఎన్నికలు అనివార్యమయ్యాయి. 'పల్లా' రాజీనామాను ఆమోదించిన ఎన్నికల సంఘం పట్టభద్రుల నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తుంది. ఇప్పటికే కొత్తగా పట్టభద్రుల ఓటు హక్కును నమోదు చేసే ప్రక్రియ ప్రారంభమైంది. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 6వ తేదీ వరకు కొనసాగనుంది.

రంగంలో మళ్లీ 'తీన్మార్'

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న రెండోస్థానంలో నిలిచారు. బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ముచ్చెమటలు పట్టించారు. తొలిసారి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థిగా 'పల్లా' సునాయసంగా విజయం సాధించగా, రెండోసారి 2021లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాత్రం గట్టిపోటీతో తక్కువ మెజార్టీతో విజయం సాధించారు. తొలి రౌండ్ నుండి కూడా తీన్మార్ మల్లన్న గట్టి పోటీనిచ్చారు. గత ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నతోపాటు టిజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, బిజెపిఅభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి ఎస్. రాములు నాయక్ సైతం పోటీ చేశారు.

ఈ ఎన్నికల్లో ప్రొఫెసర్ కోదండరామ్ సైతం గట్టిపోటీనిచ్చి మూడోస్థానంలో నిలిచారు. కాంగ్రెస్ పార్టీ ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించినా, రాములు నాయక్ సైతం భారీగా ఓట్లను కొల్లగొట్టారు. గత ఎన్నికల్లో గట్టి పోటీనిచ్చిన తీన్మార్ మల్లన్నకు ఈసారి కాంగ్రెస్ తన అధికార అభ్యర్థిగా ప్రకటించే అవకాశం లేకపోలేదు.

రాజకీయ పార్టీల నజర్ ...

ఎమ్మెల్సీ ఎన్నికల్లో గతంలో మాదిరిగానే బిఆర్ఎస్, బిజెపితోపాటు బిఎస్పీ తదితర రాజకీయ పార్టీలు సైతం పార్టీ అభ్యర్థులను రంగంలోకి దించే అవకాశాలున్నాయి. తాజా శాసనసభ ఎన్నికలతో బిఎస్పీ సైతం రాష్ట్రవ్యాప్యంగా చాలా నియోజకవర్గాల్లో పోటీ చేసి ఓటింగ్ శాతాన్ని పెంచుకుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ బిఎస్పీ పోటీ చేసే అవకాశముంది. శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఇదే జోష్ కొనసాగించే అవకాశముంటుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

నవతెలంగాణ-పర్వతగిరి



మహిళపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మామునూర్ ఏసీపీ సతీష్‌బాబు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో గురువారం ఎస్సై ఇమ్మడి వీరభద్రరావు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసిపి సతీష్‌బాబు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ముంజాలకుంటతండా గ్రామ పంచాయతీ పరిధిలోని జోగ్యాతండాకు చెందిన మహిళ వ్యక్తిగత పనుల నిమిత్తం డిసెంబర్ 31న ఉదయం 10 గంటలకు పర్వతగిరికి వచ్చి పనులు ముగించుకుని ఇంటికి తిరుగు ప్రయాణమైన క్రమంలో నల్లబెల్లి మండలంలోని మూడు చెక్కలపల్లికి చెందిన కణుకుల యాకూబ్‌రెడ్డి అనే వ్యక్తి కర్రతో, ఆటోలోని ఇనుప జాకితో ఆమెపై విచక్షణా రహితంగా దాడ చేస్తూ హత్య చేసేందుకు యత్నించగా గాయాలతో తప్పించుకున్న మహిళ ఇంటికి చేరుకుంది. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు యాకూబ్‌రెడ్డిపై కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సీఐ శ్రీనివాస్, సిబ్బంది రాజు, రమణ, కృష్ణ, లింగమూర్తి, ప్రవీణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణం ఉన్నంత వరకు ప్రజల మధ్యే : అరూరి

నవతెలంగాణ-పర్వతగిరి



నా గొంతులో ప్రాణం ఉన్నంత వరకు నియోజకవర్గ ప్రజల మధ్యలోనే ఉంటూ, నిరంతరం సమస్యలపై పోరాడుతానని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ స్పష్టం చేశారు. మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటున్నానని నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యమన్నారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను సర్పంచ్‌లుగా, ఎంపిటిసిలుగా గెలిపించుకోవడమే లక్ష్యంగా కృషిచేస్తానని చెప్పారు. నేను పరాజయం పొందినా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటు సమస్యలపై పోరాడుతానని చెప్పారు. త్వరలో జరగబోయే సర్పంచ్, పార్లమెంట్ ఎన్నికలలో గులాబీ జెండా ఎగరాలని, మీ బిడ్డ అరూరి మీ వెంటే ఉంటాడని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీపీ కమల, మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు, పార్టీ మండల అధ్యక్షుడు కుమార్,వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,సొసైటీ చైర్మన్లు మనోజ్‌కుమార్,గొర్రె దేవేందర్, నాయకులు జితేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఏకాంతం, భాస్కర్‌రావు, వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు చర్యలు

- **వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య**



నవతెలంగాణ-వరంగల్

రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు చర్యలు చేపట్టడంతో పాటు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్‌ఝా, ఆర్‌ఓలు షేక్ రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీవాకడే, కృష్ణవేణి, డిసిపి రవీందర్‌లతో కలిసి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకున్నామని, అదే స్ఫూర్తితో లోక్‌సభ ఎన్నికల నిర్వహణ జరిగేలా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ముందస్తుగా నివేదికలు తయారుచేసి ఎన్నికల కమిషన్‌కు పంపాలన్నారు. యూనిఫాం సర్వీస్ విధి నిర్వహణలో బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుటకు నియోజక వర్గాలవారిగా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ప్రణాళిక బద్ధంగా గుర్తించాలని ఆదేశించారు.

గత ఎన్నికల్లో గుర్తించిన సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను నివేదికలను ఆదారంగా వరంగల్ తూర్పు, వర్ధన్నపేట్, నర్సంపేట్ నియోజక వర్గాల పరిధిలోని ఆయా పోలింగ్ కేంద్రాలను గుర్తించి నివేధికలు తయారు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో నెలకొన్న సమ స్యలను పరిశీలించాలని కేంద్రాల వద్ద అదన పు సాయుధ బలగాలను సేకరించుటకు ప్రణాళి క సిద్ధం చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ లు బి.కిషన్ తిరుమల్, సతీష్ బాబు, జితేందర్ రెడ్డి, రఘు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు,ఎన్నికల సూపర్డెంట్ విశ్వ నారాయణ, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, తహశీల్దార్ ఇక్బాల్ తదితరలు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

- **జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా**



నవతెలంగాణ-వరంగల్

బల్దియా సంబంధించిన వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. గురువారం కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో టౌన్ ప్లానింగ్, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, శానిటేషన్, హెల్త్ విభాగాలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ జీడబ్ల్యుఎంసి కి సంబంధించిన సమస్యలను పరిష్కరిం చడానికి వివిధ శాఖల సమన్వయం అవసరమని, బల్దియా వ్యాప్తం గా అనధికార నిర్మాణాలు జరగకుండా, రహదారులను ఆక్రమించి ట్రాఫిక్ కు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విస్తరణ క్రమంలో టిడిఆర్ పెండింగ్‌లో ఉండకుండా చూడాలన్నారు. గ్రేటర్ వరంగల్‌పరిధిలో ప్రభుత్వ భవనాలకు సంబంధించిన పన్నుల వసూళ్లు, వీధి వ్యాపారులకు సంబంధిం చిన సమస్యల పరిష్కారానికి పోలీసు, ట్రాఫిక్ వారి సహకారం అవసరం అని, విద్యుత్ సరఫరాలో అవాంతరాలను నిరోధించడానికి ఎన్‌పిడిసిఎల్ వారి సహకారంతో ఈ సమాచారం బల్దియాకు అందజేయడం వల్ల ప్రజల సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, వీధి వ్యాపారులు ట్రాఫిక్ పరం గా ఎదుర్కొనే సమస్యలకు మెప్మా వారి సహకారం తో త్వరితంగా పరిష్కరించవచ్చు ని కమీషనర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ వెంకన్న, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీసీపీ ప్రకాష్‌రెడ్డి, ఏసీపీలు ఖలీల్, శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ సంజయ్‌కుమార్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పథకాలు అమలు చేస్తాం : ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-ఖానాపురం



కాంగ్రెస్ పాలనలో నియోజకవర్గ ప్రజలందరికీ పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని ఖానాపురం గ్రామపంచాయతీలో బుధవారం ఏర్పాటుచేసిన ప్రజా పరిపాలన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో ప్రతి కుటుంబానికి పథకాలు అమలుచేసి అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటామన్నారు. మండలంలోని బీడుపోడు భూములకు సంబంధించి పట్టాలు మంజూరు చేయడమే కాకుండా రైతుభరోసాను అందించి రైతులకు అండగా ఉంటామన్నారు. గత ప్రభుత్వంలో వృద్ధులకు, వికలాంగులకు ఇతర పెన్షన్ అర్హులకు పెన్షన్ అందక ఎంతో మంది ఇబ్బంది పడ్డారని గుర్తు చేశారు. అభయ హస్తం ప్రజా పాలన కార్యక్రమంలో ఇచ్చిన ఐదు గ్యారంటీలను ప్రతి ఒక్కఅర్హుడికి అందజేస్తామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు గ్యారంటీ పథకాలలో భాగంగా రెండు పథకాలను అమలు చేశామన్నారు. అభయ హస్తం ద్వారా రాబోయే వంద రోజులలో పూర్తిస్థాయిలో ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. ఉపాధి హామీ కూలీలకు, రైతు కూలీలకు ఉపాధి హామీ గుర్తింపు కార్డు ఉన్న ప్రతిఒక్కరికి నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఏడాదికి రూ.12 వేలను కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి అభయహస్తం దరఖాస్తు అందించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి అధికారంలోకి తీసుకు వచ్చారని, ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని అన్నారు. ఇందిరమ్మ పాలన ప్రతి గ్రామంలో అమలు చేస్తామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరా రు. అనంతరం ప్రజల నుండి అభయ హస్తం దరఖాస్తులను దరఖాస్తులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ తక్కలపల్లి రవీందర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, సర్పంచ్ శాఖమూరి చిరంజీవి, తహశీల్దార్ కిరణ్, విద్యుత్ శాఖ ఏఈ సంపత్, పంచాయతీ కార్యదర్శి సుప్రజ, బిల్ కలెక్టర్ ప్రసాద్, ఆఫీస్ సబార్డినేట్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ప్రభుత్వ పథకాలు : జేడీప

నవతెలంగాణ-నెక్కొండ



ప్రజా పాలనలో భాగంగా గ్రామాల్లో చేపట్టిన గ్రామసభల్లో లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందజేస్తామని మండల ప్రత్యేక అధికారి, జేడిప ఉషాదయాల్ అన్నారు. మండలంలోని అలంకానిపేటలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మిరవి అధ్యక్షతన జరిగిన ప్రజాపాలనలో గ్రామసభకు ఉషాదయాల్ హాజరై మాట్లాడారు. గ్రామ గ్రామసభలో దరఖాస్తులను ప్రతి ఒక్కటి తీసుకుని లబ్ధిదారులకు తీసుకున్నట్లు రసీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు దరఖాస్తులను ఈ నెల ఆరో తారీకు వరకు తీసుకోవడం జరుగుతుందని, తీసుకున్న దరఖాస్తులన్నింటిని ఆన్లైన్‌లో నమోదు చేపడుతామన్నారు. ఈ సమావేశంలో ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, గుంటుక సోమయ్య డిప్యూటీ తహశీల్దార్ రవి, ఏడిఈ ఐలయ్య, సూపరింటెండెంట్ జానకి దేవి, ఏఈ రాజ్ కుమార్, వైద్యాధికారి అరుణ్ కుమార్, ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య, కార్యదర్శి మధు, వార్డు మెంబర్లు ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఎమ్మెల్యే నాగరాజు





నవతెలంగాణ వర్ధన్నపేట

విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసచి మంచి స్థానంలో నిలవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు గురువారం వర్ధన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో కావలసిన అవసరతలను విద్యార్థులను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ పెన్సిల్ తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎమెల్యే కెఆర్.నాగరాజు ఆకాంక్షించారు. గురువులను గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలల విద్య విద్యార్థుల కీలకమన్నారు. విద్యార్థులు విద్యతో పాటుగా క్రీడలలో రాణించాలన్నారు. సెల్ఫ్ డిఫెన్స్ సైతం పాఠశాలలో శిక్షణ ఇస్తున్నారని విద్యార్థులు తప్పకుండా శిక్షణ పొంది స్వయం రక్షణ పొందాలని విద్యార్థులను కోరారు. విద్యార్థులు సైబర్ నేరాల పట్ల ఆకర్షితులు కాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులు యవ్వన దశలో సెల్‌ఫోన్ కు అలవాటు పడకుండా చదువుపట్ల ఆకాంక్ష పెంపొందించుకొని ఉన్నత చదువులు అభ్యసించి తల్లిదండ్రుల విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ఉన్నత విద్యను అభ్యసించాలని కోరారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసించే విద్యార్థుల అభివృద్ధిని ఆకాంక్షిస్తూ పాఠాలు బోధించాలని కోరారు. పిల్లలందరూ బాగా చదివి మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకుని రావాలని ముఖ్యంగా అమ్మాయిలు రాష్ట్రంలో జిల్లాను మొదటి స్థానంలో ఉండేలా బాగా చది వి పేరు తీసుకోవాలని రావాలని విద్యార్థి, విద్యార్థినిలకు ఎమ్మెల్యే తెలియజేశారు.

కాంగ్రెస్ పాలనలోనే ప్రజా సంక్షేమం

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే ప్రజా సంక్షేమం నెరవేరుతుందని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట పట్టణ మున్సిపల్ పరిధి లోని 11వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అభయాసం ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ ప్రజా పాలన కార్యక్రమానికి వర్ధన్నపేట శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హజరయ్యారు. దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఎమ్మేల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ప్రజలు అధైర్య పడకుండా సమన్వయం పాటించి దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎలేందర్ గారు,కౌన్సిలర్ సమ్మెట సుధీర్, టౌన్ అధ్యక్షులు కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి మాజీ జెడ్పీటీసీ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, మహమ్మద్ చోటు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, ఎండి అఫ్సర్, మున్సిపల్ కమిషనర్ జోన, ఏ.వో రాంనర్సయ్య, తహశీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంఈఓ రంగయ్య, పాఠశాల ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు అనిల్, ఉపాధ్యాయులు రాజేశ్వర రావు, తాటిపాముల రమేష్, మనుజెండర్ రెడ్డి , దేవయ్య , వంశీమోహన్ , వాణి, ధనలక్ష్మి, కళ్యాణి, సునిత,జయంజలి, విద్యార్థులు, పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్‌జీవోస్ సభ్యత్వ నమోదు పెంచాలి

నవతెలంగాణ-సుబేదారి



టీఎన్‌జీవోస్ యూనియన్ సభ్యత్వాలు పెంచాలని సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్ పిలుపునిచ్చారు. టీఎన్జీఓస్ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరం కార్యవర్గ సమావేశం అధ్యక్షులు కలకొట్ల భరత్ అధ్యక్షతన గురువారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుల రాజేందర్, బైరీ సోమయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యాశాఖలో నూతనంగా ఉద్యోగ విధుల్లో చేరిన సభ్యులకు యూనియన్ మెంబర్ షిప్ అందజేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం కృషిచేస్తున్న ఏకైక సంఘం టీ ఎన్‌జీఓస్ యూనియన్ మాత్రమేనన్నారు. కార్యక్రమంలో పుల్లూరు వేణుగోపాల్, పనికెల రాజేష్, కేంద్ర సం ఘం నాయకులు శ్యామ్ సుందర్, భూక్యా మునావర్, సారంగపాణి, ఎ.క్రిష్ణప్రసాద్, రాజేశ్వర్‌ఖాన్, మిస్త్రీప్రణయ్, ఫోరం కార్యదర్శి రాజేశ్వర్,యాకూబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జపాన్‌లో ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ టామ్ కామ్ తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ ,కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజన్సీ తెలంగాణా నుండి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన ,సెమీస్కిల్డ్ కార్మికులకు విదేశీ ప్లేస్‌మెంట్‌ను సులభతరం చేయడానికి కృషి చేస్తుందని హనుమకొండ ఉపాధి కల్పన అధికారి ఎం.మల్లయ్య తెలిపారు. టామ్ కామ్ గల్ఫ్ దేశాలతో పాటు ఆస్ట్రేలియా, కెనడా, జర్మనీ, హంగేరి, జపాన్, ఐలాండ్, రోమేనియా ,యూ కే వంటి వివిధ దేశాలలో వివిధ ప్రభుత్వ ,ప్రైవేట్ నమోదిత ఏజన్సీలతో భాగస్వామ్యాన్ని కుదుర్చుకుందని తెలిపారు. ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయడానికి, అభ్యర్థులు తప్పనిసరిగా హెూటల్ మేనేజ్ మెంట్‌లో డిప్లొమా లేదా డిగ్రీని కలిగి ఉండాలి లేదా హోటల్ పరిశ్రమలో ఎఫ్, బిగా అనుభవం కలిగి 22 నుండి 27 ఏళ్లలోపు జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ, జపాన్‌లో పనిచేయడానికి అవసరమైన అదనపు వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంపిక చేయబడిన అభ్యర్థులకు తరువాత అందించబడతాయి. పరిమిత సీట్లు అందుబాటులో ఉన్నాయని, నమోదు చేసుకోవడానికి, టామ్ కామ్ హెచ్ ఆర్ మేనేజర్ 9100798204 7 7893566493/98496395393 '. ?ఖ? 33 33 hirm-tomcom-letf@telangana.gov.in లో ఈ నెల 7 తేదీలోగా ఇమెయిల్ చేయాలని కోరారు.

'అభయహస్తం' నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు



ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్. నాగరాజు అన్నారు. మండలంలోని కక్కిరాల పల్లిలో అభయహస్తం గ్యారెంటీ దరఖాస్తుల స్వీకరణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి వారికి అన్ని విధాలుగా ప్రజలకు సలహాలు సూచనలు ఇస్తూ దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీఓ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేష్ గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి మార్నిని వెంకటేశ్వరరావు, ఏలీషా, పైడ్ల సంపత్, ఏపీవో, మెడికల్ ఆఫీసర్, పోలీస్ అధకారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



ప్రభుత్వ పాఠశాలలకు అండగా ఉంటూ మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని 60వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్ అన్నారు. ప్రతిభా పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు దాస్యం ప్రణయ్‌భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో నగదు పురస్కారాలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013వ సంవత్సరంలో నా ముగ్గురు స్నేహితులతో కలిసి విద్య రంగంలో ప్రభుత్వ పాఠశాలలను ముందు వరుసలో నిలిపేందుకు స్థాపించిన స్వచ్ఛంద సంస్థనే ఈ సర్వోదయ మిత్రమండలి అన్నారు. జిల్లాలోని మార్కజి, శాయంపేట్, వడ్డేపల్లి, సోమిడి ప్రభుత్వ పాఠశాలల్లో 9,10వ తరగతి విద్యార్థులకు భౌతిక, రసాయన, గణితం, ఏరోస్పేస్ అంశాలలో ప్రతిభా పరీక్షను నిర్వహించి మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వారికి నగదు పురస్కారాలను అందించారు. ఈ కార్యక్రమంలో శాయంపేట్ ఇంచార్జి హెడ్‌మాస్టర్ దేవమని, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్, రాజిరెడ్డి, సదానందం, సర్వోదయ బాధ్యులు పిన్నింటి విజయ్ కుమార్, మోడెం రాజేష్, మద్దెల కార్తిక్, చుంచు కార్తికేయ, శివ, యువత కొల్లూరి ఆదిత్య, అభిలాష్, బయ్య కష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 6 వరకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అభయ హస్తం 6 గ్యారెంటీ పథకాలను అందించడానికి చేపడుతున్న ప్రజాపాలన గ్రామసభలలో అర్హులైన ప్రతి ఒక్కరు జనవరి 6 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ అన్నారు. మండలంలోని సాధోనిపల్లి, రాజుపల్లి, పత్తిపాక గ్రామాల్లో గురువారం సర్పంచ్‌లు పొడమేకల మమత సంపత్, గజ్జెల లావణ్య రాజు, చిట్టిరెడ్డి రాజిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశాలలో ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్ పాల్గొని మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఒకే దరఖాస్తులో ఐదు పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ సమావేశాలలో తహసిల్దార్ సుభాషిని, ఎంపీఓ రంజిత్ కుమార్, ఏఓ గంగా జమున, టీం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఎన్ఆర్ఐ చేయూత


నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదువుతున్న క్రీడాకారులకు శాయంపేటకు చెందిన ఎన్ఆర్ఐ బాసాని వెంకటేశ్వర్లు చేయూతనిచ్చారు. క్రీడాకారులకు క్రీడాసామాగ్రి అందుబాటులో లేకపోవడంతో ఈ విషయాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య అతని మిత్రుడు ఎన్ఆర్ఐగా స్థిరపడిన బాసాని వెంకటేశ్వర్లకు వివరించగా ఆయన స్పందించారు. టేబుల్ టెన్నిస్, వాలీబాల్, ఫుట్‌బాల్, త్రోబాల్, టెన్నికాయిట్, రగ్బీ, పబ్లిక్ అడ్రస్ సిస్టంతో పాటు 4 కుర్చీలను గురువారం హెచ్ఎం పి.శ్రీలత, పిఈటి కరిత, ఉపాధ్యాయులు శేఖర్ బాబు, లీలావతి, యోగిత, శంకర్ భాయ్, నాగలత, కిరణ్మయిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎన్ఆర్ఐ వెంకటేశ్వర్లకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేశారు.

విద్యార్థులను క్రీడారంగంలో ప్రోత్సహిస్తాం

నవతెలంగాణ-కాజీపేట



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి క్రీడా రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అన్నారు. కాజీపేటలోని తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ స్కూల్ నందు ఏడవ తరగతి అయాన్‌నాయక్, 9వ తరగతి సాయిచరణ్ లు ఇటీవల కేరళలో జరిగిన ఎనిమిదవ జాతీయ సాఫ్ట్ బేస్బాల్ ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ జట్టు తరపున పాల్గొని రజిత కంస్య పతకాలు సాధించారు, ఈ సందర్భంగా విద్యార్థులను గురువారం తాళ్ల పద్మావతి విద్యాసంస్థల చైర్మన్ తాళ్ల మల్లేశం అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు తాళ్ల వంశీ, చైతన్య, కో-ఆర్డినేటర్ అఫ్జల్ ఉన్నిసా, మహేందర్ రెడ్డి,భాగ్యలక్ష్మి, యామిని, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గృహలక్ష్మి, దళితబంధు కొనసాగించాలి

నవతెలంగాణ-దామెర



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన గృహలక్ష్మి, దళితబంధు పథకాలను యధావిధిగా కొనసాగించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ను గ్రామస్తులు కోరారు. గురువారం మండలంలోని దుర్గంపేటలో ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హాజరై పరిశీలించారు. కార్యక్రమ అనంతరం ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ఎంపీపీ జాకీర్అలీ, ఎంపీటీసీ గండు రామకృష్ణ, సర్పంచ్ పురాణం రాజేశ్వరి ఈశ్వరులు గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళితబంధు పథకాలకింద ఎంపిక చేసిన లబ్ధిదారుల పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరచి న్యాయం చేయాలని వారు దరఖాస్తు అందించారు. వెంటనే స్పందించిన కలెక్టర్ ప్రభుత్వంతో సంప్రదించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-పరకాల

ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డికి . గురువారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్షాల కూటమి సహాయంతో పరకాల నియోజకవర్గ ప్రాంతాన్ని, పట్టణ ప్రాంతాన్ని అభివద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాయకులు మార్త బిక్షపతి, మేకలరాజవీరు, మేఘనాథ్, కౌన్సిలర్ భద్రయ్య తదిత రులు పాల్గొన్నారు.



గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలి

- **జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్**



నవతెలంగాణ-సుబేదారి

ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాల పరిధిలోని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కోసం హనుమకొండ జిల్లాలోని గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ సూచించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు గురించి కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్లగొండ శాసన మండలి స్థానానికి నూతనంగా ఓటు హక్కును కల్పించేందుకు గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు కోసం ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. 2023 నవంబర్ 1నాటికి మూడు సంవత్సరాల ముందు డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హతను కలిగివున్న గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు. ఉమ్మడి వరంగల్, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు చెందిన గ్రాడ్యుయేట్లు ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఇందుకు అర్హులు అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రభుత్వ ఆమోదిత విద్యాసంస్థల నుండి గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకున్నవారు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఏ మండలానికి చెందిన గ్రాడ్యుయేట్లు ఆయా మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో సమగ్ర వివరాలతో పాటు జత చేయాల్సిన జిరాక్స్ పత్రాలతో ఓటరు నమోదు దరఖాస్తు పత్రాన్ని నాయబ్ తహశీల్దార్ కు అందజేయాల్సి ఉంటుందన్నారు. ఆన్లైన్లో కూడా దరఖాస్తు ఫారాలు తీసుకోవచ్చని అన్నారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా కూడా ఓటరు నమోదు పత్రాన్ని దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

ఇప్పటికే గ్రాడ్యుయేట్ ఓటరు నమోదు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ఓటరు నమోదు కోసం దరఖాస్తు పత్రంతోపాటు డిగ్రీ,డిప్లొమా, తత్సమాన విద్యార్హతల పత్రాలను గ్రాడ్యుయేట్లు సమర్పించాలని అన్నారు. గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఫిబ్రవరి 6వతేదీ ఆఖరు గడువు అని పేర్కొన్నారు. గ్రాడ్యుయేట్లు అయిన ప్రభుత్వ ఉద్యోగులు సంబంధిత హెచ్ఓడీల ద్వారా ధ్రువీకరణ చేసిన పత్రంతో ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. డ్రాఫ్ట్ పబ్లికేషన్ ఫిబ్రవరి 24న ఉంటుందని, ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 24వ తేదీ నుండి మార్చ్ 14 వ తేదీ వరకు అందజేయాల్సి ఉంటుందన్నారు. తుది ఓటరు జాబితా ఏప్రిల్ 4వ తేదీన ఉంటుందన్నారు.

ఈ శాసనమండలి స్థానానికి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేశారని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం డిగ్రీ, డిప్లొమా, తత్సమాన విద్యార్హత కలిగిన గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు. సమావేశం అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు స్వీట్స్ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మహేందర్ జీ, కాంగ్రెస్ పార్టీ నుండి ఇ. వి. శ్రీనివాస్ రావు, బిజెపి నుండి రావు అమరేందర్ రెడ్డి, బిఎస్పీ నుండి ఎం. మణి, సిపిఎం నుండి గొడుగు వెంకట్, ఎఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, టీడిపి నుండి శ్యామ్ సుందర్, వైఎస్ఆర్సిపి నుండి రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలి : మంత్రి పొన్నం



నవతెలంగాణ-భీమదేవరపల్లి

కొత్తకొండ వీరభద్రస్వామి జాతరను అన్ని శాఖల అధికారులు సమిష్టిగా సమర్థవంతంగా పనిచేసి విజయవంతం చేయాలని బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మండలంలోని కొత్త కొండవీరభద్రస్వామి ఆలయ ఆవరణలో మకరసంక్రాంతి సందర్భంగా జరిగే జాతర ఏర్పాట్ల సమీక్ష సమావేశం గురువారం సాయంత్రం జరిగింది శాంతి భద్రతల విషయంలో పోలీసులు ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. విఐపి దర్శనంతో సాధారణ భక్తులకు ఇబ్బందులు కలగకుండా విఐపి పాసులు రూ.200 టికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. వరంగల్ కరీంన గర్ ఆర్టీసీరీజినల్ మేనేజర్లు సందర్శకులకు అనుగుణంగా బస్సుల ట్రిప్పులు ప్రవేశపెట్టాలన్నారు ఆర్ అండ్ బి అధికారులు రోడ్లకు ఇరువైపులా ఉన్న వ్యవసాయ బావుల పక్కన సూచికల బోర్డులు ఇంతవరకు పెట్టకపోవడంతో వారిపై మంత్రి ఆగ్రహంవ్యక్తం చేశారు జాతర ఆవరణలో ఉన్న మరుగుదొడ్లతోపాటు మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేయాలన్నారు కోనేరు వద్ద మహిళలు స్నానం చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు ఉల్లిగడ్డ దామర కుమ్మరులకు జాతరలో ప్రత్యేక స్థానం కల్పించాలన్నారు జాతర నిర్మాణంలో అశ్రద్ధ నిర్లక్ష్యం చేస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగరాజు అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ఆర్డిఓ రమేష్, డీసీపీ భారీ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత , ఎసిపి డేవిడ్ రాజ్ డిపిఆర్ఓ లక్ష్మణరావు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభయహస్తంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- **ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**



నవతెలంగాణ-ఆత్మకూరు

అభయ హస్తం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెంచికలపేటలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ కోరే లలిత అధ్యక్షతన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు అభయ హస్తం పథకం కొరకు దరఖాస్తు చేసుకోవాలని, గతంలో లబ్ది పొందుతున్న అర్హులు మళ్లీ దరఖాస్తు చేసుకోనవసరం లేదని తెలిపారు. ఈనెల 6వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి నాలుగు నెలలకు ఒకసారి నిర్వహిస్తుందని అని అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని దీనిలో భాగంగా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండు గ్యారెంటీ లను అమలు చేసిందని, మిగతా వాటికి ప్రస్తుతం దరఖాస్తు స్వీకరణ జరుగుతుందని, అభయ హస్తంపథకంలో ద్వారా అన్నింటినీ అమలు చేస్తుందని తెలిపారు.

పరకాల నియోజకవర్గంలో నేను ఇచ్చిన హామీ ప్రకారంగా మొదటగా రైతులకు ఆధునిక వంగడాలు, పరికరాలు, నూతన విధానాన్ని అభివద్ధి చెందిన ప్రపంచ దేశాలకు ధీటుగా మనం కూడా అభివద్ధి చెందాలని రైతులను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిలను ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు, అంగన్వాడి టీచర్లు సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, జెడ్పీటీసీ కక్కెర్ల రాధిక రాజు,ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి,ఎంపీఓ రాజిరెడ్డి,డిప్యూటీ తహసిల్దార్ సంగీత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కమలాపురం రమేష్,మాజీ ఎంపీపీ బీరం సునందసుధాకర్‌రెడ్డి ఎంపీటీసీ మమత రవీందర్, ఉప సర్పంచ్ కవిత అశోక్, డైరెక్టర్ ఉడుత రాజేందర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు లింగయ్య, మందపల్లి ప్రసాద్, కుసుమ రవీందర్, కష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో గుణాత్మక విద్యనందించేందుకు చర్యలు

- **వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ జిల్లా ప్రభుత్వ విద్యాసంస్థలలో గురుకులాలలో విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించుటకు పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యఅన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో ఉమ్మడి గురుకులాలలో ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ద్వారా దరఖాస్తులు స్వీకరణ పోస్టర్లను జిల్లా కలెక్టర్ జిల్లా గురుకులాల సమ న్వయ అధికారి ఆర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ కార్పొరేట్ పాఠశాల ధీటుగా నిర్వహిస్తున్న గురుకులాల్లో సీటు సాధించడం తమ పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు బాటలు వేస్తామని ఆశిస్తున్నామని చెప్పారు ఉమ్మడి గురుకులాల్లో ఐదవ తరగతి ప్రవేశానికి ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు ఆహ్వానిస్తున్నట్లు, డిసెంబర్ 18 నుండి ఈనెల 6 వరకు రూ.100లు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకొనుటకు ఆస్కారం కలదని అన్నా రు. 2023-24లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసు కోవాలని. ఈ ఉమ్మడి గురుకుల ప్రవేశ పరీక్ష ఫిబ్ర వరి 11 ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడు తుందని, కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ పిల్లలకు గురుకులాలలో సీటు సాదిం చుటకై ఈ ప్రవేశ పరీక్ష కొరకు దరఖాస్తు చేసుకోవా ల్సిందిగా కోరుతున్నట్లు వివరించారు.

ఈ అవకాశాన్ని విద్యార్థుల తల్లిదం డ్రులు అందరూ సద్విని యోగం చేసుకోగలరని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ స్వాతి, సూపరింటెండెంట్ తీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలకం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-వర్ధన్నపేట



సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు అన్నారు. గురువారం వర్ధన్నపేట మండల శాఖ అధ్యక్షులు తాటిపాముల రమేష్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట జెడ్పీహెచ్ఎస్ ఆవరణలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజ్ చేతుల మీదుగా పిఆర్టియు యూనియన్ క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమం కోసం పనిచేస్తుందని త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని తెలిపారు. విదార్థులు క్రమశిక్షణతో ఆ పట్టుదలతోటి చదివి ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాపాక సదానందాం మండల అధ్యక్షులు తాటిపాముల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్, జిల్లా దొసోక సిమేడ అధ్యక్షులు మనువెందర్‌రెడ్డి, రాష్ట్రబాధ్యులు కుమారస్వామి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి సునితా వాణి, కళ్యాణి, దేవయ్య, వంశీమోహన్, రాజేశ్వర్‌రావు, అశోక్‌లు పాల్గొన్నారు.

పెండింగ్ మెస్ బిల్లులను విడుదల చేయాలి

- **ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్**



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నహాస్టల్స్ విద్యార్థుల మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, హాస్టల్స్ లలోగత ఐదు నెలల నుండి రూ.5,485 కోట్లు మెస్‌బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విద్యార్థులు చాలీచాలని సమస్యలతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెల్ఫేరు హాస్టల్స్ కు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి స్టాలిన్, జస్వంత్, కళ్యాణ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మీ బిల్లులు మంజూరు చేయాలి : చల్లా

నవతెలంగాణ-పరకాల



పరకాల నియోజకవర్గంలోని నిరుపేద గహలక్ష్మి లబ్ధిదారుల బిల్లులను మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జిల్లా కలెక్టర్ సిక్త్ పట్నాయక్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గహలక్ష్మి లబ్ధిదారులను ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎలాంటి దరఖాస్తులు లేకుండా చేర్చుకోవాలని అన్నారు. పరకాల నియోజకవర్గంలో 3,000 మంది ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేసేలా ప్రత్యేక చొరవ చూపాలన్నారు. కాంగ్రెస్ అభయహస్తం మేనిఫెస్టోలోని 6 గ్యారంటీలను ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఐదు లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలన్నారు .గహలక్ష్మి పథకంలో మూడు లక్షలు ఆర్థిక సహాయం అందుతుందనే ఉద్దేశం లో గహలక్ష్మి లబ్ధిదారులు పాత గహాలను కూల్చివేసి నూతన ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి లబ్ధిదారుడి ఇంటికి అధికారులు నేరుగా పరిశీలించి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం మారాగానే గహలక్ష్మి పథకాన్ని రద్దు చేసినట్లు ఉత్తర్వులు విడుదల చేశారు. మళ్లీ కొత్తగా దరఖాస్తు చేర్చుకోవాలని ప్రకటిస్తే ప్రస్తుతం పురోగతిలో ఉన్న గహలక్ష్మి లబ్ధిదారులు రోడ్డున పడతారని తెలిపారు ,ఇల్లు లేని నిరుపేదల పరిస్థితిని దష్టిలో ఉంచుకొని మంచి నిర్ణయంతో లబ్ధిదారులకు బిల్లుల మంజూరుకు కషి చేయాలని తెలిపారు.

IN THE COURT OF THE II-ADDL. JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A.No.of 2023
IN
O.S.No. 1282 of 2023

Between:
1. THOUTAM ANITHA, W/o. Late Thoutam Sadanandam, Aged: 51 Years, Occu: Household,
2. THOUTAM VIVEK, S/o. Late Thoutam Sadanandam, Aged: 31 Years, Occu: Pvt. Employee,
3. THOUTAM SNEHA, D/o. Late Thoutam Sadanandam, Aged: 29 Years, Occu Pvt. Employee,
R/o. H.No.23-6-194/A/502, Akruthi Avenue Apartment, Beside Vishal Mega Mart, Hunter Road, Hanumakonda City and District.
.....*Plaintiffs*

And
1. The District Collector, Hanumakonda District.
2. To whomsoever it may concern
.....*Defendants*

NOTICE

To
Whomsoever It May Concern
Please take notice that the above plaintiffs filed a suit for declaration against the defendants to declare them as legal heirs of late Thoutam Sadanandam The above case is posted on 02-02-2024 for your appearance at above court at 10.30 am, either through an Advocate or personally. If you fail to attend the Hon'ble court on the above date, the Hon'ble court proceeds against you as per records.
//By the Order of the Hon'ble court//

P.KEERTI TEJA REDDY
OLAPU SANTHOSH
ADVOCATE
HANUMAKONDA
CELL:8125398234

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
శుక్రవారం | జనవరి 05, 2024 | www.navatelangana.com

చెక్‌డ్యామ్‌ల పనితీరుపై రైతు సదస్సు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని గంగాపురం గ్రామం పరిధిలో కేంద్ర జలశక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చెక్ డ్యాముల పనితీరును గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ బందారం సుశీల ఆధ్వర్యంలో రైతు సదస్సును ఏర్పాటు చేశారు. దీని ముఖ్య ఉద్దేశ్యం గతంలో గంగాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్ డ్యామ్‌ల పనితీరును గ్రామ రైతులతో చర్చలు జరిప ఆ చెక్ డ్యామ్‌ల వల్ల జరుగుతున్న లాభనష్టాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా భూగర్భ జలాల ప్రాముఖ్యతను వివరించారు.. ఈ కార్యక్రమంలో సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు రీజినల్ డైరెక్టర్ జి.కృష్ణమూర్తి, హైదరాబాద్ వాటర్ బోర్డు సీనియర్ సింటిస్టు రాణి వీఆర్, డ్రాక్టర్ సుధీర్ కుమార్, టి.మాధవ్, బీకే మొహంత, బీజే మధుసూదన్, కొల్లి రాంబాబు, డీఆర్‌డీవో టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ సెక్రెటరీ రాజశేఖర్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్



ప్రభుత్వ పథకాలైన, అభయహస్తం కింద ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందని వైస్ ఎంపిపి, సర్పంచ్ దంపతులు చల్లా ఉమా సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తాటికొండ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలనలో పాల్గొని ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం క్రింద ఐదు గ్యారెంటీల దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించేందుకు అధికార యంత్రాంగం ప్రజల మధ్య పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మేలు చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ రాములు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



కొమ్మూరిని విమర్శించే స్థాయి మీకు లేదు

నవతెలంగాణ-బచ్చన్నపేట

కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీకు లేదని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బుధవారం పత్రికా విలేఖరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలపైన చేసిన అనుచిత వ్యాఖ్యలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని బచ్చన్నపేట కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్ అన్నారు. చేర్యాల పెద్ద చెరువు మత్తడి స్థలాన్ని అప్పటి ఎమ్మెల్యే కబ్జా చేసిన భూమిని చేర్యాల ప్రజలకు తిరిగి దక్కాలని పోరాటం చేసిన వ్యక్తి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. విద్యార్థుల చదువులకై తన సొంత భూములను హాస్టళ్లకు ఉచితంగా అందించిన వ్యక్తి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. తన సొంత డబ్బులతో ప్రాజెక్ట్ నిర్మాణానికి ఎస్టిమేట్ తీసి, బీడు భూములకు సస్యశ్యామలమయ్యే విధంగా పోరాటం చేసి ప్రాజెక్టులు తీసుకొచ్చిన వ్యక్తి కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి పాలన ఎదుర్కొని పోరాటం చేయలేని మీరు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కావాలనే కొమ్మూరి ప్రతాపరెడ్డి పై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇలాంటి ఆరోపణలు మరోసారి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

టీపీయూఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఉపాధ్యాయులే సమాజాభివద్ధికి తోడ్పాటు గా నిలుస్తారని తహసీల్దార విశాలాక్షి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కార్యాలయంలో తెలంగాణ ఉపాధ్యాయ ప్రాంత క్యాలెండర్‌ను టీపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి మూసిని వేణుగోపాల్ తో కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల టీపీయూఎస్ అధ్యక్షులు భాస్కర్, పృథ్వీరాజ్, కార్యదర్శి నవీన్ కుమార్, కోటి, అశోక్ కుమార్, రవి, ఎస్ఏ శ్రావణ్ కుమార్, సంగీత మాధురి తదితరులు పాల్గొన్నారు.

మానవసేవే మాధవ సేవ



నవతెలంగాణ-తొర్రూరు

మానవసేవే మాధవసేవ పరమార్ధంగా ప్రజలకు సేవ చేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంతోష్ అన్నారు. 67వ జన్మదిన సందర్భంగా తొర్రూరు పట్టణంలో గురువారం నిరుపేదలైనటువంటి 15 కుటుంబాలకు ఒక్కొక్కకుటుంబానికి 10 కిలోల చొప్పున బియ్యం కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం నాయకులు పెదగాని సోమన్న కళావతి దంపతులు అందజేశారని తెలిపారు. సమాజంలో కడుపేదలను గుర్తించి ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిర కంటి కొమురయ్య, పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్, వడ్లకొండ వెంకట సాయిలు, సోమ సత్తయ్య చారి, బొమ్మరబోయిన వెంకన, సోమయ్య, జంజీరాల మనోహర్, అల్లూరి కుశాల్, వేల్పుల వెంకన్న, మహిళా నాయకురాలు మహేశ్వరి, ధర్మారపు నాగన్న, పందుల యాకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్‌అందజేత



నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని చిన్నవంగర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐదవ తరగతి గురుకుల ఎంట్రెన్స్ పరీక్ష స్టడీ మెటీరియల్ అందజేశారు. గురువారం పాఠశాల ఉపాధ్యాయుడు కోట వెంకటేశం తన సొంత ఖర్చులతో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకనాటి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి, గరిష్ఠ స్థాయిలో గురుకుల పాఠశాలల్లో సీటు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వెంకటేశంను అభినందించారు. ఈకార్యక్రమంలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వేముల సంతోష్, సీఆర్పీల రాష్ట్ర కోశాధికారి యాసారపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమర్ధవంతమైన విద్యా నైపుణ్యాలను అందించాలి

నవతెలంగాణ-గార్ల

పాఠశాలలో విద్యార్థులకు సమర్ధవంతమైన విద్య నైపుణ్యాలను ఉపాధ్యాయులు అందించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధన సాధ్యమవుతుందని ప్యానల్ టిం ప్రధానోపాధ్యాయులు జి.గంగు అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం స్థానిక గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను ప్యానల్ టీం సభ్యులు తనిఖీ చేశారు. పాఠశాలలో తరగతి గదులు పరిశీలన, విద్యా నైపుణ్యాలు, విద్యాబోధనపై తరగతుల వారిగా పరిశీలించారు. అనంతరం పాఠశాల భోధన సిబ్బందితో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, స్వల్ప కాలిక ప్రయోజనాల కంటే దీర్ఘ కాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని విద్యాబోధన చేపట్టాలని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఒక పాఠశాల నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈతనిఖీ లలో ప్రధానోపాధ్యాయులు డి.కోటేశ్వరి, టింసభ్యులు స్వామి, శ్రీలత, వీరాస్వామి, లక్ష్మీ, సరస్వతి, ఫూల్ సింగ్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ లక్ష్యం: నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇందిర



నవతెలంగాణ-స్టేషన్ ఘన్‌పూర్

ప్రజా సమస్యలను పరిష్కరించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర అన్నారు. ప్రజా పాలనలో భాగంగా గురువారం మీదికొండ, రాఘవాపూర్ గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో పాల్గొన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన, ఆరు గ్యారెంటీల అమలు ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తుందని, ఈగ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలను రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అందజేస్తుందన్నారు. ప్రజాపాలన దరఖాస్తుల ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చూడాలన్నారు. అనంతరం మండలంలోని సముద్రాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు కుమారుని వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారపాక రవి, ఆర్డీఓ రామ్మూర్తి, ప్రత్యేక అధికారి డాక్టర్ సుగుణకర్‌రాజ్, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ మనెమ్మ యాదగిరి, ఎంపిటిసి దయాకర్, నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగరబోయిన శ్రీరాములు, బొందయ్య, నీల శ్రీధర్, పంచాయితీ కార్యదర్శులు అశోక్ కుమార్, వేణుగోపాల్, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

చిల్పూర్ లో..

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజక వర్గ ఇంచార్జీ ఆదేశాను సారం గురువారం చిలుపూర్ మండలం క్రిష్టాజీ గూడెంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజా పాలన గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణలో భాగంగా ఆపార్టీ మండల ఇంచార్జీ తీగల మహేందర్ ఆధ్వర్యంలో ఇంటింటా తిరిగి ప్రజలకు దరఖాస్తులోని విధివిధానాలను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మర్రి దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు గడ్డమీది సురేష్, జిల్లా నాయకులు సాదం గట్టయ్య, ఉపాధ్యక్షుడు పుట్ట కిరణ్ రెడ్డి, అధికార ప్రతినిధి సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ప్రజాపాలన దరఖాస్తు గురించి వివరించాలి: కలెక్టర్





నవతెలంగాణ-జనగామ

ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. గురువారం జనగామ పట్టణంలోని నెహ్రూ పార్క్ సమీపం సెయింట్ పాల్స్ స్కూల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన నిర్వహణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు దరఖాస్తు ఫారాలు నింపడంలో పూర్తి వివరాలను అధికారులు అందించాలన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా సరిపడా సమాచారాన్ని దరఖాస్తులు పొందుపరిచేలా అధికారులు ప్రజలకు సహ కరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న గ్యారంటీల పథకం గురించి వివరించి దరఖాస్తు నింపేలా చూసుకోవాలన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు:

మున్సిపల్ ఛైర్‌పర్సన్ జమున

ప్రభుత్వ అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా కృషి చేస్తామని జనగామ మున్సిపల్ ఛైర్ పర్సన్ పి.జమున అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 17వ వార్డులో నిర్వహిస్తున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున ఆ వార్డ్ కౌన్సిలర్ జక్కుల అనిత వేణుమాధవ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరిస్తున్న దరఖాస్తులో పొందుపరిచిన ప్రతి అంశాన్ని ప్రజలు జాగ్రత్తగా నింపాలన్నారు. దరఖాస్తులను ఆయా కేంద్రాల్లో అందజేయాలన్నారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యులు చెంచరాపు శ్రీనివాస్ రెడ్డి, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యండి కమాలుద్దీన్, కందుల రాజు, కూరపటి రాజ్ చంద్ర , కేమిడి కృష్ణ, సులేగం రాఘవేంద్ర, పూజారి రమేష్, బురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు మహాసభలకు పోతన సాహిత్య కళావేదిక ప్రతినిధులకు ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి

ఈనెల 5,6,7 తేదీలలో రాజమహేంద్రవరంలో జరిగే రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభలకు పోతన సాహిత్య కళావేదిక ప్రతినిధులు ఆహ్వానం అందిందని పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యకు బుజేందర్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు నిర్వహిస్తున్న అంతర్జాతీయ తెలుగు మహాసభలతో పోతన సాహిత్య కళావేదిక నుండి ఇద్దరిని ఆహ్వానించారని తెలిపారు. అంతర్జాతీయ తెలుగు మహాసభలకు హాజరు కావాలని సారస్వత్ పరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులుకేవీవీ సత్యనారాయణ కోరారని తెలిపారు. అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో పాల్గొనే అవకాశం రావడం ఆనందంగా ఉందన్నారు. అంతర్జాతీయ తెలుగు మహాసభలకు పోతన సాహిత్య కళావేదిక కార్యదర్శి దేవసాని ఉపేందర్ హాజరవుతున్నారన్నారు. అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో పాల్గొని అవకాశం బొమ్మర గ్రామానికి గర్వకారణమన్నారు. మహాసభల్లో పోతన కీర్తిని చాటుతామని తెలిపారు.



సేవాలాల్ సేన ఆధ్వర్యంలో.. ఈనెల 6, 7న కబడ్డీ క్రీడలు



కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-పాలకుర్తి

సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ఈనెల 6,7 న పాలకుర్తి మండలంలోని నారబోయిన గూడెం (ఉమ్మడి వావిలాల (గ్రామపంచాయితీ) లో నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నామని సేవాలాల్ సేన మండల అధ్యక్షుడు ప్రవీణ్ నాయక్ తెలిపారు. నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడలను విజయవంతం చేయాలని కోరుతూ గురువారం పాలకుర్తి లో గల విశ్వాస్ డిగ్రీ కళాశాలలో కబడ్డీ క్రీడల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రవీణ్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడిడ, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జహనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు ప్రారంభిస్తారని తెలిపారు. రెండు రోజులపాటు నిర్వహించే క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులకు దాతల సహకారంతో మధ్యాహ్న భోజన సౌకర్యంతో పాటు నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ, 8016, రెండవ బహుమతి రూ 6016, మూడవ బహుమతి రూ 4016, నాలుగవ బహుమతి రూ 2016 అందజేస్తామని తెలిపారు. కబడ్డీ క్రీడల ప్రారంభ కార్యక్రమానికి మహాత్మ హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంట రవీందర్, పాలకుర్తి సబ్ డివిజన్ వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్, సీఐ బానోతు కాశీరాం నాయక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు సపావత్ రాంబాబు నాయక్, జిల్లా అధ్యక్షుడు ధారావత్ శంకర్‌నాయక్‌లు హాజరవుతారని తెలిపారు. నియోజకవర్గస్థాయి కబడ్డీ క్రీడలను విజయవంతం చేసేందుకు క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈకార్యక్రమంలో క్రీడా పోటీల నిర్వాహకులు మూడావత్ గణేష్ నాయక్, మాలోతు సురేష్ బాబు, దిలీప్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

అర్చకత్వంలో మహానుభావులు శ్రీసౌమిత్రి రంగాచార్యులు

గుర్తుగా అర్చకుడికి ఆలయ నిర్మాణం

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

అర్చకత్వంలో మహానుభావులు శ్రీ సౌమిత్రి రంగాచార్యులని వరంగల్ నగర భద్రకాళి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ భద్రకాళి శేషు, యాజ్ఞిక పీఠం కిషోర స్వామిలు అభివర్ణించారు. ప్రపంచానికి మార్గదర్శకత్వంగా మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీరామ చంద్ర స్వామి ఆలయంలో అర్చకుడికి మందిర నిర్మాణం చేశారు. ఉదారమైన గుణం, మహోన్నత సంస్కృతికి ఆ గ్రామప్రజలు అతీతంగా నాంది పలికారు. ఐదు దశాబ్దాలపాటు గ్రామంలో శ్రీరామునికి 52యేండ్లు సేవ చేస్తూ, అందరితో కలిసిమెలిసి ఉంటూ గతేడాది జనవరి 23న మరణించగా, గ్రామస్థుల కోరిక మేరకు శ్రీ సౌమిత్రి రంగాచార్యుల కుమారులు లక్ష్మణాచార్యులు, రామాచార్యులు ఆలయం కట్టించారు. కాగా అతని భార్య క్రిష్ణ కుమారి, కుమారులు సౌమిత్రి లక్ష్మణాచార్యులు, రామాచార్యులు, కూతురు, అల్లుడు వకులమాల, రాఘవాచార్యులు, తాటికొండ అర్చకులు, మనువడు వరుణకుమార చార్యులు, బంధు మిత్రులతో కలిసి గురువారం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 14యేండ్లలోనే అర్చకత్వాన్ని స్వీకరించి అర్చకుడిగా, పురోహితుడిగా, వైద్యుడిగా గ్రామ ప్రజలకు ఎనలేని సేవ చేశారని అర్చకులు, గ్రామస్థులు గుర్తు చేసుకున్నారు. అర్చకుడికి ఆలయ నిర్మాణం ఓ ఘట్టంగా నిలుస్తుందని భావించారు. వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వేదపాఠశాలలో సత్ప్రవర్తన, మంచిని నేర్పి, పురోహితులను మరింతగా తీర్చిదిద్దాలని కోరారు. రంగాచార్యులు గ్రామస్థుల సహకారంతో రామాలయం నిర్మాణం చేశారని, సాన్నిహిత్యం, కలివిడిగా ఉండి అందరిని కలుపుకొని వెళ్లేవారన్నారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఎస్పీ మాధవాచారి, యాజ్ఞిక పీఠం శిష్య బృందం, తెన్ను రాఘవా చార్యులు, రంగా చార్యులు, వైస్ ఎంపిపి చల్లా సుధీర్ రెడ్డి, సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి, రాపోలు మధుసూదన్ రెడ్డి, రాములు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.





అర్హులందరూ దరఖాస్తులు చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులందరూ అభయహస్తం కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్ తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని పెద్ద తండా బి పంచాయతీతో పాటు పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో డిఆర్‌డిఓ పిడి, మండల ప్రత్యేక అధికారి మొగులప్ప, మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి జయంతి తో కలిసి ఆయన మాట్లాడుతూ పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, ఎంపీఓ రవికుమార్, జిల్లా అధికారి కొండల్ రెడ్డి, పెద్ద తండా బి సర్పంచ్ జరుపుల మోజీ బాలు నాయక్, ఎంపీటీసీ బానోతు చత్రు నాయక్, ఉపసర్పంచ్ హరిలాల్‌నాయక్ తో పాటు పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-లింగాలఘనపురం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో సురేందర్ అన్నారు. గురువారం మండలంలోని పటేల్‌గూడెం, కిష్టగూడెం, జీడికల్, రామచంద్రగూడెం గ్రామాలలో "ప్రజా పాలన" కార్యక్రమంలో భాగంగా గ్రామ సభలు సర్పంచ్‌లు దేవేంద్ర, భవాని, రాజు, వాణిలు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రజాపాలనలో 1837దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారి లత , తహశీల్దార్ వినయలత, ఎంపిఓ మల్లికార్జున్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సదానందం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఐదవ తరగతి ప్రవేశాలకు ఆహ్వానం

నవతెలంగాణ-పాలకుర్తి

గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతి ప్రవేశాల కోసం విద్యార్థిని విద్యార్థులు ఆనలైనలో దరఖాస్తులు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి సూచించారు. గురువారం ఆమె మాట్లాడుతూ నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు 2024-25 విద్య సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 6 వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు చేసుకునే విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంత విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వధువరులను ఆశీర్వదించిన విద్యనాథ్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మాజీ ఉప సర్పంచ్ కుమారుడి వివాహానికి హాజరై కాంగ్రెస్ సీనియర్ నాయకులు విద్యనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం యాదాద్రి జిల్లా జరిగిన పడమటి కేశ్వపూర్ మాజీ ఉపసర్పంచ్ ఐలయ్య గౌడ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరి వెంట గ్రామ సర్పంచ్ గిద్దల రమేష్, వార్డు సభ్యులు చల్ల సంతోష్ రెడ్డి, బండారి భాస్కర్, నాయకులు నిమ్మ కరుణాకర్ రెడ్డి, నరసింహ యాదవ్, రాజు యాదవ్, నరేష్ యాదవ్, చుండు రవి తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్ ఘన్ పూర్

మండలంలోని చాగల్ గ్రామానికి చెందిన లొంక వెంకటయ్య(55) మరణించగా, గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు చేపూరి ప్రభాకర్, నాయకులు సదానందం, శంకరయ్య, అమీర్, గ్రామ యూత్ అధ్యక్షుడు పొన్న రాజేష్, యాకయ్య యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పళ్లా నర్సయ్య కుమార్తె వివాహ మహోత్సవానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పిఎసిఎస్ ఛైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్‌లు గురువారం హాజరై నూతన వధువరులను ఆశ్వీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వధూవరులను ఆశ్వీర్వదించిన వారిలో కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వరావు, సుందర్, కిషన్, మల్లి బాబు, షేక్ యాకుబ్ పాషా, జి. లెనిన్, అశోక్, గుగులోత్ శ్రీను, బి.రాంసింగ్, శ్రీకాంత్, రాము తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ప్రజాప్రతినిధులు, నాయకులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ 14వ వార్డు కౌన్సిలర్ గంధసిరి ఉపేంద్ర లింగమూర్తి కుమారుడు గంధసిరి హరీష్, వాసవి దంపతుల ముద్దుల కుమార్తె ఆరాధ్య పుట్టిన రోజు వేడుకను గురువారం మున్సిపాలిటీ మరిపెడలోని రెడ్డి ఫంక్షన్ " హాల్లో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ గుగులోతు సింధూర రవినాయక్, ఎంపిపి గుగులోతు అరుణ రాంబాబునాయక్, జడ్పిటిసి తేజావత్ శారధా రవీందర్నాయక్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పిఎస్ గూడెం సర్పంచ్ నూకల అభినవ రెడ్డి హాజరై చిన్నారిని అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బానోతు శ్రీను, రేఖ లలిత వెంకటేశ్వర్లు, పూరుకొండ శ్రీనివాస్, బాదావత్ హతిరాం, ఏడెల్లి పరశురాములు, జాటోతు కౌసల్య గణేష్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, బంధు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులు రశీదు పొందాలి

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రజాపాలన దరఖాస్తులు ఇచ్చిన లబ్ధిదారులు తప్పనిసరిగా రశీదు పొందాలని అదనపు కలెక్టర్ డేవిడ్ తెలిపారు. గురువారం అదనపు కలెక్టర్ ప్రజా పాలన కార్యక్రమాన్ని పురస్కరించుకుని అభయ హస్తం పథకాల కింద చేపడుతున్న దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం పరిశీలిస్తూ ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆదాయం సర్టిఫికేట్ అవసరం లేదని, ఆధార్ రేషన్ కార్డు ఉంటే చాలన్నారు. ప్రతి ఒక్కరి దగ్గర దరఖాస్తు తప్పనిసరిగా స్వీకరిస్తామన్నారు. 5 గ్యారెంటీలకి ప్రభుత్వం అందజేసే దరఖాస్తు ఇవ్వాలని ఇతర పథకాలకు తెల్ల కాగితంపై రాసి దరఖాస్తు ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సునీల్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్‌కు రూ.25 లక్షల ఎంపీ నిధుల మంజూరి

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:



కేసముద్రం మండలంలోని మున్నూరు కాపు సంక్షేమ సంఘం కమ్యూనిటీ హాల్‌కు రాజ్యసభ సభ్యులు, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర ఎంపీ ల్యాడ్స్ నిధుల నుండి రూ.25 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాదులో మండల సంక్షేమ సంఘ కమిటీకి కేటాయింపు పత్రాన్ని అందించారు. ఈకార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు చందా గోపి, ప్రధాన కార్యదర్శి కమటం స్వామి, కోశాధికారి సింగంశెట్టి ఏకాంతం, కుల సంఘం మండల అధ్యక్షులు కమటం శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రావుల మురళి తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో ప్రవేశాలకై దరఖాస్తుల ఆహ్వానం: కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశాలకై 2024-25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన జారీ చేసినట్లు కలెక్టర్ కె.శశాంక ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులను 21వ శతాబ్దపు సవాళ్లను ధీటుగా ఎదురుకోవడానికి సిద్ధం చేస్తుంది. ఈ లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పిందన్నారు. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈగురుకుల పాఠశాలల్లో 5వ తంగతిలో ప్రవేశాలకై ఫిబ్రవరి 11వ తేదీన ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు అన్ని జిల్లాలలో (ఎంపిక చేయబడిన కేంద్రాలలో) ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తులను ఆంలైన్‌లో సమర్పించాలని ఆఖరు తేది.06.01.2024 గా ఉందని మరిన్ని వివరాలకు, ప్రాస్పెక్టస్ కొరకు http://tswreis.ac.in, http://tgtwgurukulam.telangana.gov.in, http://mjptbcwreis.telangana.gov.in,http://tgcet.cgg.gov.inలను చూడవలసిందిగా పేర్కొన్నారు.

ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలి: కమిషనర్ ప్రసన్నారాణి

నవతెలంగాణ-మహబూబాబాద్



అర్హులైన లబ్దిదారులు ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలని మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్ ప్రసన్నారాణి తెలిపారు. మహబూ బాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 36వ వార్డులో నిర్వహించిన ప్రజా పాలన సభలో ఆమె మాట్లాడారు. ప్రజలందరూ ప్రజాపాలనలో పాల్గొని అర్హులైన వారందరూ ఆరు గ్యారెంటీలను పొందాలన్నారు. 6వతేదీ వరకు ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించబడుతాయన్నారు. ప్రజలందరూ తప్పకుండా దరఖాస్తులు చేసుకొని సంక్షేమ పథకాలు పొందాలన్నారు. 36 వ వార్డులో ప్రజా పాలన వార్డు సభ బాగా జరిగిందని కొనియాడారు. ఈ వార్డు సభ కార్యక్రమంలో సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధిరెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి.నీరజారెడ్డి, ధర్మన్న వార్డ్ ఆఫీసర్ శ్యాం గుప్తా, రాజ్యలక్ష్మి, బషీర్ శ్రీనివాస్, సారయ్య, భవాని, సుశీల, మాధవీ, గాదెం శ్యాం ప్రసాద్, భారత రమేష్, నునావత్ బాలు, బానోత్ ప్రవీణ్, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మంద శంకర్, కిట్టు సరోజన, శైలజ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి: ఎంపీపీ

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు అన్నారు. గురువారం మరిపెడ మండలంలోని ఎల్లం పేట, సోమ్లతండా, లూనావత్ తండా, ఊల్లేపల్లి, బురహాన్ పురం, డిఎస్ఆర్ జెండాల్‌తండా, తదితర గ్రామాల్లో ప్రజాపరిపాలన గ్రామసభలు సర్పంచ్‌లు అధ్యక్షతన నిర్వహించారు. ఎల్లంపేటలో జరిగిన సభకు ఎంపీపీ గుగులోతు అరుణరాంబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కాగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ఐదోవ రోజు అభయా హస్తం దరఖాస్తుల స్వీకరణ పోటా పోటీగా కొనసాగుతుంది. ధదరఖాస్తులను స్వీకరణ అనంతరం లబ్దిదారులకు రశీదు పత్రాలను అందించారు. మూడు ప్రాంతాల్లో వేర్వేరుగా జరిగిన ఈగ్రామసభలకు తహసిల్దార్ డి.సైదులు, ఎంపీడీవో కె.ధనసింగ్, ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి, టీం కోఆర్డినేటర్ గా ఉన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ రఘురాం, గుగులోత్ రమేష్‌నాయక్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గండి మహేష్ గౌడ్, వీరమల్లు, సిహెచ్ ప్రభాకర్, భూక్య కృష్ణ నాయక్, పిఆర్ ఏఈ శ్రీనివాస్‌నాయక్, ఎలక్ట్రిసిటీ ఏఈ మహేష్, వెలుగు ఏపీఎం రాములు, ఆర్ఐ నందానాయక్, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్‌శాఖ, ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ వినోద్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని చింతలపల్లి, పెద్ద మంగ్యా తండా గ్రామాలలో కొనసాగుతున్న ప్రజాపాలన ను తహసిల్దార్ వినోద్ కుమార్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు జాటోత్ శారద రమేష్, కాటం మల్లారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నీరజ, ఆంజనేయులు,నాయకులు వెంకటరెడ్డి, బత్తుల యాకయ్య,ఎడ్ల యాకుబ్ రెడ్డి, వడ్లకొండ కుమార్, జాటోత్ రవి నాయక్,తుకారాం, లచ్చిరాం తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అనుమానాలు నివృత్తి చేయాలి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఆరోగ్యారెంటీలపై ప్రజల్లో అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని తెలంగాణ ప్రభుత్వం అనుమానాలు నివృత్తి చేసి ప్రజలకు ఆరు గ్యారెంటీలను అమలు చేసి ఆదుకోవాలని ఎంపీపీ తూర్పాటి చిన్నఅంజయ్య, జడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌లు ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా మండలంలోని పోలేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలలన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పడి నెల పూర్తయి రెండు నెలలు కావస్తున్న ఇప్పటివరకు రైతుబంధు, పెన్షన్లు అందలేదని, రైతులు రెండో పంట వేసుకోవడానికి సిద్ధంగా ఉన్న రైతాంగానికి రైతుబంధు రాలేదని, సాగునీటి సౌకర్యం లేదన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు ఈ పథకం వల్ల అనేకమంది ఆటో క్యాబ్ డ్రైవర్లకు జీవితాలు బజారున పడ్డాయని, వారికి ప్రత్యామ్నాయంగా జీవనోపాధి కల్పించాలని, ప్రభుత్వం అమలు చేస్తామని చెప్తున్న అనేక సంక్షేమ పథకాల పట్ల ప్రజలకు అనుమానాలను నివృత్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ పందుల యాకయ్య, ఎంపీడీవో కుమార్, వైస్ ఎంపీపీ శ్యాంసుందర్ రెడ్డి, షేక్ అంకుష్, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి నాగార్జున, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసమే 'ప్రజా పాలన': ఎమ్మెల్యే మురళీనాయక్







నవతెలంగాణ-కేసముద్రంరూరల్

సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిందని ప్రజలకు దక్కాల్సిన పథకాల కోసం ఒక్క దరఖాస్తు సమర్పిస్తే సరిపోతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. గురువారం కేసముద్రం మండల లోని అమీనాపురం, కోరుకొండ పల్లి, ధన్నసరి గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా 6 గ్యారంటీల పథకాలు అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రూ.10 లక్షల పెంపు ఇప్పటికే చేపట్టడం జరిగిందన్నారు మిగిలిన ఐదు గ్యారంటీ పథకాలను అమలు చేయడానికి ప్రజా పాలన కార్యక్రమం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని చెప్పారు. . ప్రజలు ఎవరు కూడా అధైర్య పడద్దని ప్రతి పేదవాడికి కాంగ్రెస్ సంక్షేమ ఫలాలు తప్పనిసరిగా అందుతాయన్నారు. ఈప్రజా పాలన దరఖాస్తు స్వీకరణ దరఖాస్తులు ఈ ఒక్కరోజే దరఖాస్తులు మొత్తం అందజేయాల్సిన అవసరం లేదని ప్రజలు హడావుడిగా కంగారు పడాల్సిన పరిస్థితి లేదని ఈ మండలంలోని ప్రతి కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలాగా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అమీనాపురం గ్రామ సర్పంచ్ పురం రాజమణి, కోరుకొండ పల్లి గ్రామ సర్పంచ్ నాగలి జ్యోతి శ్రీనివాస్, దినసరి సర్పంచ్ కొండ్రెడ్డి శ్రీవాణి రవీందర్ రెడ్డి, దన్నసరి ఉప సర్పంచ్ వెంకన్న, ఎంపిటిసి బాలు నాయక్, కొండా సురేష్ వార్డు సభ్యులు , పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంబటి మహేందర్ రెడ్డి, ప్రజా పాలన జిల్లా ఇన్‌ఛార్జ్ డిహెచ్ఓ సూర్యనారాయణ ఎంపీడీవో రవీంద్రరావు , బండారు దయాకర్, బండారు వెంకన్న, దామర కొండ ప్రవీణ్, చిలువేరు సమ్మె గౌడ్, అంబటి గోపాల వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులకై దళారీలను ఆశ్రయించవద్దు

మహబూబాబాద్:

దరఖాస్తుల కొరకు వాటిని పూరించేందుకు దళారీలను ఆశ్రయించరాదని ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీ నాయక్ తెలిపారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ మండలం రెడ్యాల గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభయహస్తం పథకం కింద దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి శాసనసభ్యులు మురళి నాయక్ హాజరై మాట్లాడుతూ నిరుపేదల ఆర్థిక అభివృద్ధి పెంచేందుకు ప్రభుత్వం చేపట్టిన అభయహస్తం కింద పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వమే దరఖాస్తులను ఉచితంగా అందిస్తున్నన్నారు. అదేవిధంగా దరఖాస్తులను పూర్తి సమాచారం నింపేందుకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి అధికారులను కూడా నియమించిందని లబ్దిదారులు ఎట్టి పరిస్థితుల్లోనూ దళారీలను ఆశ్రయించరాదని అధికారులను సంప్రదించాలన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు రెడ్యాల, జమాళ్ళపల్లి, నడిగూడ, గడ్డిగూడెం గ్రామాల కు బస్సు సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు అదేవిధంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు రహదారి విస్తరణ కూడా చేపడుతామన్నారు. అనంతరం సభ ఆవరణ్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బండ వెంకన్న బృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై తమ కళా ప్రదర్శనలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి నియోజకవర్గ అధికారి సూర్యనారాయణ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ చింతల లలిత, అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేను పుట్టిన గడ్డకు ఏదో చేయాలని తపన

నేను పుట్టి పెరిగి బాల్యం గడిపిన గ్రామానికి ఏదో చేయాలని తపన నాలో ఉందని గ్రామ అభివృద్ధి చేస్తానని నియోజకవర్గ రూపురేఖలు మారుస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పర్వతగిరి గ్రామపంచాయతీ లో గురువారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన అభయహస్తం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ పాల్గొని మాట్లాడారు. నేను బుడిబుడి అడుగులు వేసి నా బాల్యం, విద్యా బ్యాసం కూడా ఇక్కడి నుంచి మొదలైందని నేను పుట్టిన గడ్డకి ఏదో చేయాలని తపనతో మీ ముందు ఇలా నిలబడ్డానని నన్ను ఆదరించిన ఈ నియోజకవర్గ, గ్రామ పంచాయతీకచే ప్రజానీకానికి మరో మారు వందనాలు అని అన్నారు. ప్రజా పాలన అభయ హస్త కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి ప్రారంభించినప్పటి నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. ఈ ఆరు గ్యారె ంటీలను మీరు సక్రమంగా వినియోగించుకొని, మళ్లీ మళ్లీ తప్పులు దొరలకుండా చూసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ సూర్య నారాయణ, ఆర్డీఓ అలివేలు, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, పర్వతగిరి సర్పంచ్ శ్యామ్, పర్వతగిరి ఎంపీటీసీ భూక్య రామచంద్రనాయక్, సోమ్లా తండా సర్పంచ్ ఇస్లావత్ బాలాజీ, ఉద్యమ కారుల ఫోరమ్ జిల్లా నాయకులు ధరం సోత్ నారాయణ సింగ్, ఉప సర్పంచ్ అనిత వెంకన్న, వార్డ్ మెంబెర్ మానస, పంచాయతీ సెక్రటరీ పార్వతి, పర్వతగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్, ఆశ వర్కర్స్, ముడుపుగల్ ఎంపీటీసీ రాంరెడ్డి, భూక్యా సరిత, , తదితరులు పాల్గొన్నారు.

జడ్పీహెచ్ఎస్ కల్వల పాఠశాలలో బాలికలకు సైకిళ్ల పంపిణీ

కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వలలో చదువుతున్న దూరప్రాంతాల నుంచి వచ్చే రవాణా సౌకర్యం లేని బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ (3150) బ్రాంచ్ వారు సైకిళ్ల ఉచితంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ దూరంప్రాంతాల నుంచి వచ్చే పేద పిల్లలకు సైకిళ్లను అందజేయడం రోటరీ క్లబ్ వారి యొక్క ధాతృత్వానికి నిదర్శనమన్నారు. ఈసందర్భంగా ప్రధాన ఉపాధ్యా యులు ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు రోటరీ క్లబ్ ఆఫ్ హన్మ కొండ బ్రాంచ్ ప్రెసిడెంట్ ఏ.రవీంద్రనాథ్, జనరల్ సెక్రెటరీ సతీష్, పాస్ట్ అసి స్టెంట్ గవర్నర్ దారం శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గంటా సంజీవరెడ్డి, ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజు, వార్డ్ మెంబర్ గంట కవిత, ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ ఉపాధ్యాయులు చీకటి వెంకట్రాంనరసయ్య, గొట్టం రోజా రాణి, నాగేందర్, ఆర్ భిక్షపతి, ఎం.ఏకాంబ్రం, వి.రాజేంద్ర చారి, బి.బాలషో రెడ్డి, ఏ.వెంకటేశ్వర్లు, వి.రాము తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నెల్లికుదురు:

గ్రామాలకు కావలసిన మౌలిక వసతులను గుర్తించి గ్రామాలను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. గురువారం మండలంలోని రాజుల కొత్తపల్లి లో జరిగిన ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరై స్వయాన ఎమ్మెల్యే దరఖాస్తుల స్వీకరించారు. మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి, మునిగలవేడు, నరసింహుల గూడెం గ్రామాలలో ఎంపీడీవో శేషాద్రి, తహసిల్దార్ కోడి చింతల రాజు టీమ్ల ఆధ్వర్యంలో అభయహస్తం దరఖాస్తుల కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఎన్నికల హామీలో ఇచ్చిన హామీలను అమలుపరిచేందుకే అభయ హస్తం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామన్నారు ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేసి తీరుతామని హామీ ఇచ్చారు. రాజుల కొత్తపల్లి ప్రజల రుణం తీర్చుకుంటానని డాక్టర్ మురళి నాయక్ అన్నారు.

మా గ్రామ సమస్యలు తీర్చండి: సర్పంచ్ ఎంపీటీసీ

ఎన్నో ఏండ్లుగా ఆగ్రామానికి బస్సు సౌకర్యం లేక జిల్లా కేంద్రానికి నెల్లికుదురు మండల కేంద్రానికి నిత్యం అవసరాల నిమిత్తం పోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, సాగునీటికి కెనాల్ కాల్వ నుండి నీరు అందక రైతాంగం అవస్థలు పడుతున్నామని సర్పంచ్ సంధ్యారాణి ఎంపిటిసి గోవర్ధన్ ఎమ్మెల్యే కోరారు వెంటనే ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందించి గతంలో నడిచి ఇప్పుడు బంద్ అయిన గ్రామాలను సంబంధిత ఆర్టీసీ డిఎంతో మాట్లాడి వెంటనే ఆగ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తానన్నారు రైతులకు కూడా ఇబ్బంది పడకుండా నీటి సౌకర్యం కూడా కల్పించేందుకు సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, మండల ప్రత్యేక అధికారి రామారావు తాహ సిల్దార్ రాజు, స్థానిక ఎంపీడీవో ఎంపీఓ బండారు పార్థసారధి, సర్పంచ్ తుళ్ళ సంధ్యారాణి, చింతకుంట్ల యాకన్న, ఎంపీటీసీ వెల్డి గోవర్ధన్ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ జేల్ల వెంకటేష్ పంచాయతీ కార్యదర్శి. అశ్విని మగ్గ యాకోబురెడ్డి, మణిదీప్ తోపాటు రెండు టీంల సభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌కు ఘన సన్మానం..

నవతెలంగాణ-మరిపెడ





మరిపెడ మండల కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మరిపెడ మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్‌ను ఘనంగా సన్మానించారు. గురువారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే రామచంద్రునాయక్‌ను ఎస్ఎఫ్ఐ బృందం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు వీరబాబు ఎమ్మెల్యేతో మాట్లాడుతూ విద్యార్థి సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజలకు పెన్షన్స్ పెంచిన విధంగానే విద్యార్థులకు కూడా స్కాలర్‌షిప్స్, ఫీజురీయింబర్స్‌మెంట్, మెస్ కాస్మోటిక్ చార్జెస్ లు పెంచాలని కోరారు. మూతబడిన పాఠశాలలను తెరిపించాలని ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థలు బలోపేతం చేయాలని ఎమ్మెల్యే రామచంద్రనాయక్‌కు వారు వివరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కుమ్మరికుంట్ల రమేష్, ఆర్యన్, సునీల్, సాయి, ప్రదీప్,మోహన్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఫిజియో పేయిన్ రిలీఫ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్వామి హాస్పిటల్ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీదుర్గ ఫిజియో పెయిన్ రిలీఫ్ సెంటర్‌ను డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా రామచంద్రునాయక్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటుచేసిన ఫిజియో సెంటర్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్య క్రమంలో డాక్టర్ ప్రశాంత్, కాంగ్రెస్ నాయకులు, వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాలం రవీందర్‌రెడ్డి, షేక్ అఫ్జల్, షేక్ తాజోద్దీన్,షేక్ ఖలీల్,షేక్ ఖాదర్, ఎండి.అప్సర్, గుగులోతు రవినాయక్, గుగులోతు నాన్య నాయక్, మూడ్ శ్రీకుమార్, గుగులోతు విష్ణు , గంగయ్య, రవికాంత్, వెంకన్న మాజీ వార్డ్ మెంబర్ గుండగాని వెంకన్న, గుండగాని వేణు, రాజు, బీసీ యాకయ్య, మక్బుల్, టి. మహేష్, వీరన్న, వెంకన్న, నవీన్‌లు పాల్గొ న్నారు.

రోడ్డు ప్రమాదంలో మండల వాసి దుర్మరణం

నవతెలంగాణ-పెద్దవంగర:



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల వాసి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొరిపల్లి గ్రామానికి చెందిన మట్టిపల్లి ఉప్పలయ్య-ఐలమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు ఉన్నారు. వీరిలో రెండో కుమారుడు మట్టిపల్లి నందు (22) గత కొన్నేళ్లుగా హైదరాబాదులో డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అశోక్ లీలాండ్ వాహనంలో బేకరి స్వీట్స్ తరలిస్తుండగా మార్గమధ్యంలో ఆంధ్రప్రదేశ్ పరిధిలో రోడ్డు ప్రమాదం జరిగింది. సత్తెనపల్లి గ్రామ శివారు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై రోడ్డు డివైడర్‌ను వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందారు. బతుకుతెరువు కోసం వెళ్లి అకాల మరణం చెందడం పట్ల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

భర్త అదృశ్యం.. పోలీస్ స్టేషన్‌లో భార్య ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల

భర్త అదృశ్యంపై భార్య పిర్యాదు చేసిన సంఘటన గురువారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై ఎస్.జీనత్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తీర్లాపురం గ్రామానికి చెందిన తేజావత్ అమర్ సింగ్ అనే వ్యక్తి ఇంట్లో భార్యతో ఈనెల 2వ తేదీన గొడవపడి ఇంట్లో నుండి వెళ్లిపోయాడని చుట్టూ ప్రక్కల, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకి లభ్యం కాలేదని చెప్పారు .అదృశ్యం అయిన భర్త అమర్ సింగ్ భార్యా తేజావత్ ప్రియాంక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జీనత్ కుమార్ తెలిపారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని ఆపార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. గురువారం అవుతాపురం గ్రామానికి చెందిన బెల్లంకొండ లచ్చమ్మ (80), పెద్దవంగర మండల కేంద్రానికి చెందిన మచ్చ సోమయ్య (74) ఇటీవల వృద్ధాప్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఆయన, బాధిత మృతదేహాలను సందర్శించి, పూలమాలలతో నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందించారు. వారితో మాట్లాడి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రంగు మురళిగౌడ్, సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్‌యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్‌గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ.జాను, బోనగిరి లింగమూర్తి, కొండ్రాతి కొమరమల్లు, లక్ష్మణ్, అవుతాపురం గ్రామ పార్టీ అధ్యక్షుడు బొమ్మెరబోయిన రవి, ఏదునూరి రాములు, గోపాల్, వీరేష్, యాకూబ్, సత్తయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

పెంకు యజమానులు మెరుగైన రేట్ల ఒప్పందానికి సిద్ధం కావాలి

నవతెలంగాణ-బయ్యారం



భద్రాద్రి కొత్తగూడెం, మహ బూబాబాద్ జిల్లాలలో ఉన్న పెంకు పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల వేతన ఒప్పందం ఎడల యజమానులు నిర్లక్ష్య వైఖరిని విడనాడి మెరుగైన రేట్లను పెంచి ఒప్పందం చేయాలని, లేనియెడల నిరవధిక సమ్మె తప్పదని భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు అరెల్లీ కృష్ణ డిమాండ్ చేశారు. కార్మికుల రేట్ల విషయంలో యజమానులు మొండి వైఖరితో ఉన్నందున గురువారం జరిగిన చర్చలు విఫలం అయ్యాయని ఆయన తెలియజేశారు. చర్చలు ఫలప్రదం కాకపోవడానికి యజమానుల నిర్లక్ష్య వైఖరి కారణమని దీనిని విడనాడాలన్నారు. పెంకు పరిశ్రమ కార్మికుల వేతనాల ఒప్పందం పై తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్, యజమానుల మధ్య పూర్ణ టైల్స్ లో చర్చలు జరిగాయి. యజమానులు యూనియన్ డిమాండ్లను పెడచెవిన పెట్టి సానుకూల చర్చలకు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో చర్చలు విఫలమయ్యాయని ఆయన తెలియజేశారు. ఈచర్చలలో రెండు జిల్లాల యజమానులు మాగంటి ప్రసాద్, బండారి వెంకన్న, సాంబశివరావు, అరవింద్, విక్రమ్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డిలు పాల్గొనగా, తెలంగాణ టైల్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు జే.సీతారామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎస్.కె మదర్, కార్యదర్శి ఏపూరి వీరభద్రం, మూతి రాంబాబు, సనప రాంబాబు, శ్రీరాములు, దుర్గా ప్రసాద్, లింగ్యా, లక్ష్మీనారాయణ, రవి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



మూలమర్రి తండాలో అక్రమంగా ఇసుక డంప్‌లు..?

పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మండలం మూలమర్రితండ గ్రామ పంచాయతీ పరిధిలో అక్రమంగా ఇసుక డంప్‌లు, రాసులు నిల్వ చేసుకున్నట్లు పలువురు ఆరోపించారు. గ్రామ పంచాయతీకి చెందన కొందరు గ్రామ శివారు పాలేరు వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా జేసీబీతో ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తోడుకుని వందలాది ట్రిప్పులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నట్లు తెలిపారు. ఇట్టి ఇసుక నిల్వలను కొరత ఉన్నప్పుడు అతిక ధరలకు విక్రయించి, లక్షల రూపాయాలు అర్జిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గత కొంతకాలంగా ఈ అక్రమ వ్యాపారాలు జరుగుతున్నా అధికారులు ఎవరు కూడా కన్నెత్తి చూడకపోవడం విచారకరమంటున్నారు. జీరో దందా చేస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడంలేదని పలువురు బహిర్గంగానే ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పోలీస్, రెవెన్యూ అధికారులు స్పందించి అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక రాసులను సీజ్ చేయాలని మూలమర్రితండా ప్రజలు కోరుతున్నారు.

నవతెలంగాణ
నమ్మదగ్గ తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శుక్రవారం | జనవరి 05, 2024 | www.navatelangana.com

ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆలేటి సుదర్శన్



నవతెలంగాణ- మంగపేట

మంగపేట ఇన్‌చార్జి ఎంపీడీఓగా ఆలేటి సుదర్శన్‌ను నియమిస్తూ గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి ఉత్తర్వులు జారీ చేశారు. మంగపేట ఎంపీడీఓగా విధులు నిర్వర్తిస్తున్న కర్నాటి శ్రీధర్ గుండెపోటుతో మతిచెందగా ఆయన స్థానంలో మంగపేట మండలపరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ గా విధులు నిర్వర్తిస్తున్న ఆలేటి సుదర్శన్‌కు (ఎఫ్‌ఏసి) ఇన్‌చార్జి ఎంపీడీఓ భాధ్యతలు అప్పగించారు. కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సుదర్శన్ గురువారం ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు.



ప్రజాపాలన దరఖాస్తులను ఆన్ లైన్‌లో నమోదు చేయాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

ప్రజా పాలన గ్రామ సభలలో వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ పి.శ్రీజ సంబంధిత అధికారులను సూచించారు. గురువారం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వెంకటాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఇప్పటివరకు స్వీకరించిన దరఖాస్తులు తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు సమర్పించే ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు అందించాలని అన్నారు. అనంతరం ఎంపీపీ ఎస్(లక్ష్మీదేవిపేట), జెడ్‌పిహెచ్‌ఎస్(లక్ష్మీదేవిపేట) ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు స్లిప్ టెస్టులు నిర్వహించాలని, ప్రతి విద్యార్థి హాజరయ్యేలా పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం నల్లగుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అంగన్‌వాడీలు, ఆశా కార్యకర్తలు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు అమలుజేస్తాం : అదనపు కలెక్టర్

నవతెలంగాణ - ములుగు

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా వచ్చే దరఖాస్తులను పరిశీలించి నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తామని అదనపు కలెక్టర్(రెవెన్యూ) డి వేణుగోపాల్ అన్నారు. గురువారం మంగపేట మండలంలోని వడగూడెం, కొత్తమల్లూరు, మల్లూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రభుత్వ గ్యారంటీలతో పాటు, ఇతర సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, ఇతర దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. రేషన్ కార్డుల కోసం అధికంగా దరఖాస్తులు వస్తున్నాయని, దరఖాస్తులను స్వీకరించి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని అన్నారు.

సకాలంలో దరఖాస్తుల నమోదు పూర్తి చేయాలి

నవతెలంగాణ-మంగపేట

ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో ఆన్లైన్‌లో నమోదు చేయాలని అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) వేణుగోపాల్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలానికి వచ్చిన వేణుగోపాల్ ప్రజాపాలన కార్యక్రమ అమలు తీరును పరిశీలించారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో తహసీల్దార్ భైరి వీరస్వామి పర్యవేక్షణలో కొనసాగుతున్న ప్రజాపాలన పనుల తీరుతెన్నులు, అధికారుల పనితీరును ప్రత్యేక్షంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం విధించిన నిర్ణీత గడువు తేదీలోపు పనులను పూర్తి చేయాలని సూచించారు. డీటీ మల్లేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్, గుండెబోయిన నంద కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుచ తప్పకుండా అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ అన్నారు. మండలంలోని నాచారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీల పథకం, అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎంపీపీ హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన పేదలకు ఆరు సంక్షేమ పథకాలు అందించి న్యాయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోమల, ఎంపీటీసీ స్వప్న, సర్పంచ్ కాశాని రామయ్య,ఉప సర్పంచ్ దరవత్ శారద, వార్డు సభ్యులు తూటి దేవేందర్, గాజు రమా, సప్పిడి రాజయ్య, లోకల చంద్రకళ, కుమ్మరి సరిత, పంచాయతీ కార్యదర్శి రమేష్,స్పెషల్ అధికారి హరిత, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : సీఐ

నవతెలంగాణ-చిట్యాల

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సీఐ వేణుచందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ మైదానంలో ఎస్సై జంగిలి రమేష్ ఏర్పాటు చేసిన సదస్సులో విద్యార్థులకు, క్రీడాకారులకు మాదకద్రవ్యాల నిర్మూలన, డ్రగ్స్, మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే దుష్పరిణామానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులు మత్తు పదార్థాలపై అవగాహన పెంచుకొని గ్రామాల్లోని ప్రజలకు వాటి పరిస్థితి గురించి వివరించాలని తెలిపారు. ఎక్కడైనా డ్రగ్స్ విషయం తెలిసిన తక్షణమే సమాచారం ఇస్తే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు కూడా క్రమశిక్షణతో చదువుకుంటూ పాఠశాలలకు, కళాశాలలకు మంచిపేరు తీసుకురావాలన్నారు. నేటి సమాజంలో మహిళలు, చిన్నపిల్లలపై జరిగే ఆకృత్యాల నివారణకు ప్రభుత్వం రూపొందించిన చట్టాలు, రక్షణ చర్యలపై క్రీడాకారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ అస్లాం, నవీన్, లింగన్న, ఉపాధ్యాయులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సన్మార్గంలో నడవాలి : సీఐ

నవతెలంగాణ-గణపురం

విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని చిట్యాల సీఐ వేణు చందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ పాఠశాల విద్యార్థులకు డ్రగ్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సిఐతోపాటు ఎస్సై మచ్చ సాంబ మూర్తి హాజరై మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యంతో చదివినప్పుడే వాళ్ళు అనుకున్నది సాధిస్తారని అన్నారు. చిన్న వయసులోనే కొందరు డ్రగ్స్‌కు అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి చెడు మార్గానికి వెళ్లకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సుమన్, తదితరులు పాల్గొన్నారు.

తస్సార్ కాలనీలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలోని తస్సార్‌కాలనీలో గురువారం ప్రజా పాలనలో భాగంగా గురువారం అభ యహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. సింగిల్ విండో చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ పథకాలకు సంబంధించి జత పరచవలసిన పత్రాలు, ఇతర వివరాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్ రెబ్బ ప్రదీప్, మాజీ కోఆప్షన్ సభ్యుడు లడ్డు, తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి అభివృద్ధే లక్ష్యం

- **ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడమే లక్ష్యమని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి వేషాలపల్లి, జంగేడు, కాశింపల్లిలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారుల నుండి గ్యారంటీ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముందుకు సాగుతుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీని రూ.10లక్షలకు పెంచినట్టు చెప్పారు. మిగతా పథకాలను అమలు చేసేందుకు రాష్ట్ర



ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమాన్ని ముందుకు తీసుకువచ్చిందన్నారు. అధికారులు ప్రజల వద్దకు వెళ్లి గ్యారంటీల పథకం దరఖాస్తులను స్వీకరిస్తున్నారని అన్నారు. ఈ పథకాలతో పేదలందరికీ తగు న్యాయం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో వికలాంగులకు రూ.6000 పింఛన్, మహిళలకు రూ.2500, రైతుబంధు రూ.15000 అందజేస్తామన్నారు. వడ్ల కొనుగోళ్లలోనూ అవినీతిని అరికట్టి, రైతుల వద్ద ఎలాంటి దోపిడీ లేకుండా చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ధరణిని రద్దుచేసి, భూమాత అందుబాటులోకి తెస్తామని, అర్హులైన రైతులకు పట్టాలు అందజేసి, రైతుబంధు, బీమా వర్తించేలా కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ దవఖానాల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించి మెరుగైన వైద్యం అందిస్తామని అన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు

భూపాలపల్లి టౌన్ : క్రీడలు మానసిక ఉల్లాసాలికి శారీరక ధృడత్వానికి దోహదపడుతాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి కబడ్డి క్రీడా పోటీ



లను ఆయన ప్రారంభించారు. ముందుగా క్రీడల సందర్భంగా క్రీడాకారులతో ఎమ్మెల్యే కబడ్డి ఆడి వారిలోనూతన ఉత్సాహన్ని నింపారు. అనంతరం సత్యనారా యణరావు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని అన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన వారు రాష్ట్రస్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, నాయకులు కురుమిళ్ళ శ్రీను, బాలాజీ, బాలరాజు, సోమయ్య ,కడారి మాలతి, బడితల వెంకటస్వామి, ప్రసాద్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కాంగ్రెస్ అర్బన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, కౌన్సిలర్లు దాట్ల శ్రీనివాస్,ముంజాల రవిందర్, చల్లా రేణుక, కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

పెండింగ్ మెస్ బిల్లులు విడుదల చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్స్ విద్యార్థుల మెస్ బిల్లులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుగులోతు రమేష్‌నాయక్, టీఎల్ రవి అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్డిఓకు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడారు. సోషల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, గురుకులాలలో ఐదు నెలల నుండి రూ.5,485 కోట్ల మెస్ బిల్లులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. విద్యార్థులు చాలి చాలని సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్య



మాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ. జిల్లా ఉపాధ్యక్షులు రవితేజ, జిల్లా కమిటీ సభ్యులు బాలు, స్వామి, బైరేష్, సింహాద్రి పాల్గొన్నారు.

భూపాలపల్లి టౌన్ : పెండింగ్ మెస్ కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ సంక్షేమశాఖ పరిధి పెండింగ్ డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలని కోరారు. గురుకులాలు, కేజీబీవీలు, ఆశ్రమ పాఠశాలలు, జనరల్, ప్రీ మెట్రిక్ పోస్టు మెట్రిక్ హాస్టల్స్‌లో పౌష్టికాహారం అందించాలన్నారు. ఏ శాఖలో కూడా పెరిగిన ధరలో కారణంగా టెండర్ల ప్రకారం నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం లేద న్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్‌కు సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పత్రికలు పని చేయాలి

- **జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**
- **నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ**

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పత్రికలు పని చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు . గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రముఖ దినపత్రిక నవతెలంగాణ 2024 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల సమస్యలు అధికారుల దష్టికి తీసుక వచ్చి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో నవతెలంగాణ ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని,నవతెలంగాణ పత్రిక ప్రజల మన్ననలు పొందుతూ, మరింత అభివద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విలేకరులకు, జిల్లా అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో డీపీఆర్ఓ శ్రీధర్, నవతెలంగాణ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఎర్రం సతీష్‌కుమార్, భూపాలపల్లి టౌన్ రిపోర్టర్ పుల్ల సజన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక నవతెలంగాణ దినపత్రిక

- **హెచ్‌ఎం లకావత్ పద్మ, టీఎస్ యుటిఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి ఈసం బుచ్చయ్య**
- **నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ**

నవతెలంగాణ-తాడ్వాయి

నిరంతరం ప్రజా సమస్యలపై ప్రచురితమయ్యే వార్తలను ప్రచురించే దినపత్రిక నవతెలంగాణ దినపత్రిక అని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాల తాడ్వాయి హెచ్‌ఎం లక్కావత్ పద్మ, టీఎస్ యుటిఎఫ్ ములుగు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఈసం బుచ్చయ్య లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఉపాధ్యాయ నాయకులతో కలిసి నవతెలంగాణ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికలో ఉన్నది ఉన్నట్టుగా నికచ్చితంగా వార్తలు రాసే ఏకైక పత్రిక నవ తెలంగాణ దినపత్రిక అని అన్నారు.ప్రతి నిత్యం ప్రజా సమస్యలపై ప్రజల సమస్యలు వెలికితీసే దినపత్రిక అని కొనియాడారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని అన్నారు. కార్మిక, కర్షక, శ్రామిక, రైతుల, పేదల, బడుగు,



బలహీన వర్గాల అభ్యున్నతికి నవతెలంగాణ పత్రిక నిరంతరం కషి చేయాలని ఆకాంక్షించారు. గత ఏడాది మంచి చెడులను మరచి కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉద్యోగ నాయకులు ఈసం సీతమ్మ పాయం గోపాల్, జవహర్లాల్, సరళ తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలి

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల క్రీడా పాఠశాలలో జరిగిన ఇగ్నోఫెస్టివల్ ముగింపు కార్యక్రమాన్ని ఆమె హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదువుకునే రోజుల్లో



క్రమశిక్షణ నేర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పే మాటలను గౌరవించి వాటిని ఆచరణలో పెట్టాలన్నారు. ఈ దేవ భవిష్యత్ యువతపైనే ఆదారపడి ఉందన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని, అప్పుడే రాణిస్తారని గురుకులం రీజియనల్ కోఆర్డినేటర్ అగిస్టన్ అన్నారు. ఇగ్నో ఫెస్టివల్ ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ధ్యాన్యం, యోగా వంటివి నేర్చుకోవాలన్నారు. విద్యతోనే కుటుంబ ఆర్థిక అభివద్ధి ఆదారపడి ఉంటుందన్నారు. కార్యక్రమంలో గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వసుందర, లెక్చరర్లు, తదితరులు పాల్గొన్నారు.

షర్మిలతో కలిసి కాంగ్రెస్‌లో చేరిన జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-భూపాలపల్లి

వైఎస్సార్‌టీపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ వైఎస్ షర్మిలతో కలిసి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే షర్మిలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించాగా తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జి దీపా దాస్ మున్షి అప్పం కిషన్‌కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖుల్ని కలిసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా అప్పం కిషన్ మా



ట్లాడుతూ... రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రి చేయడం వైయస్ రాజశేఖర్ రెడ్డి లక్ష్యం అని ఆ లక్ష్యం దిశగా నేడు కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు ఎన్ఎస్‌యుఐలో పనిచేయడం జరిగిందని అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీలో ఏ బాధ్యత ఇచ్చినా శక్తివంచన లేకుండా నిజాయితీగా పనిచేస్తానని తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని కాంగ్రెస్ పార్టీలో పూర్తిగా విలీనం జరిగిందని, నేటి నుంచి అందరం కలిసి కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు.



మంత్రి పొంగులేటిని కలిసిన ఎస్‌పీకే సాగర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎస్‌పీకే సాగర్ హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించారు.



వనదేవతలను దర్శించుకున్న 'రవీందర్ నాయక్'

నవతెలంగాణ- తాడ్వాయి

మేడారం సమ్మక్క- సారలమ్మను తెలంగాణ రాష్ట్ర హెల్త్ అండ్ పబ్లిక్ సంచాలకులు రవీందర్‌నాయక్, వైద్యాధికారుల బృందం మండల ప్రత్యేక అధికారి జిల్లా వైద్యాధికారి అల్లం అప్పయ్య ఆధ్వర్యంలో గురువారం వనదేవతలను దర్శించుకున్నారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు డోలు వాయిద్యాలతో ఆదివాసి సంప్రదాయాల ప్రకారం ఘనంగా స్వాగతం పలికారు. సమ్మక్క- సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు వనదేవతలకు ప్రత్యేక మొక్కులు చెల్లించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ ఈసారి మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్యాధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. సందర్శకులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా వైద్యాధికారి అప్పయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా వైద్యాధికారి సాంబశివరావు, వైద్యులు ప్రశాంత్, రమణ, మధుసూదన్, అంబరీష్ తదితరులు పాల్గొన్నారు.



జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు కానిస్టేబుల్ సతీష్ ఎంపిక

నవతెలంగాణ-గణపురం

డిసెంబర్ నెల 23,24,25 తేదీలలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని బాలానగర్ హెచ్‌ఐఎల్ క్రీడామైదానంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి 69వ సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్ పోటీలలో ఉమ్మడి వరంగల్ జిల్లా జట్టు నుండి గణపురం మండల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ కంచెర్ల సతీష్ క్రీడలో పాల్గొని విజయం సాధించి జాతీయ స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. అనంతరం మహారాష్ట్రలో ఈనెల 6 నుండి 10 వ తేదీలలో జరగబోయే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సతీష్‌ను బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు బి. రవీందర్, జనరల్ సెక్రెటరీ వీరన్న, సెలక్షన్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు. తనకు సహకరించిన ఉమ్మడి వరంగల్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ వీరన్నకు, సభ్యులకు కానిస్టేబుల్ సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

నలుగురిపై కేసు నమోదు : ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-రేగొండ

అక్రమంగా గుడుంబా తయారు చేసి విక్రయిస్తున్నారని సమాచారం మేరకు గురువారం గోరుకొత్తపల్లి మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో గుడుంబా స్థావరాలపై రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తన సిబ్బందితో గుడుంబా స్థావరాలపై దాడులు చేసి చేసి నలుగురుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. గ్రామానికి చెందిన,బానోతు లక్ష్మి బోడ రాజ్యలక్ష్మి బోడ రామ్ సింగ్, అజ్మీర రాజక్క అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్నారని వారి నుండి 20 లీటర్ల గుడుంబా, 350 లీటర్ల బెల్లం పాకం స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

ఖమ్మంలో రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలు : టీపీటీఎఫ్

నవతెలంగాణ-రేగొండ

ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని టీపీటీఎఫ్ పిలుపునిచ్చింది. గురువారం రేగొండ, గోరి కొత్తపల్లి మండలంలోని రూపిరెడ్డిపల్లి, జగ్గయ్యపల్లి, రేగొండ,భాగీర్తపేట పాఠశాలల్లో టీచర్లతో సమావేశాలు నిర్వహించి, చిన్నకోడపాక ఉన్నత పాఠశాలలో సంబంధిత కరపత్రాన్ని ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి హాజరై మాట్లాడారు. పదేండ్లుగా విద్యా ,ఉపాధ్యాయ రంగంలో పేరుకుపోయిన ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయుల కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు సేవా నాయక్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం 317 జీవోను ఆగమాగం అమలు చేయడం వల్ల వందలాది ఉపాధ్యాయులు స్థానికతను కోల్పోయారన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని ,పెండింగ్ మూడు డిఏలను ఆర్థిక బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గువ్వాడ జగపతిరావు ,జిల్లా ఉపాధ్యక్షులు ఆలేటి సాంబయ్య నాయకులు ఇప్పకాయల కుమారస్వామి కొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



భాదల్లో తోడుగా ఉంటాం : జ్వాలాయూత్

నవతెలంగాణ-మంగపేట

విధి వంచించిన పేదలకు, అభాగ్యులకు తమ వంతు సహాయ సహకారాలు అందించి వారి భాదల్లో తోడుగా ఉంటామని జ్వాలాయూత్ అధ్యక్షుడు కోడెల నరేష్ అన్నారు. గురువారం మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన కేబుల్ ఆపరేటర్ కొరికొప్పుల సత్యం కుటుంబానికి జ్వాలాయూత్ ఆధ్వర్యంలో రూ.10000 నగదుతోపాటు 25 కిలోల బియ్యం అందించారు. ఈ సంధర్బంగా నరేష్ మాట్లాడుతూ.. కేబుల్ ఆపరేటర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న సత్యం పక్షవాతంతో మంచానికి పరిమితమయ్యాడని, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని, కుటుంబ పోషణ భారమై, వైద్యం చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నాడని అన్నారు. జ్వాలాయూత్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో విరాళాలు సేకరించి వారి కుటుంబానికి అందించినట్లు తెలిపారు. ఇలాంటి పేద కుటుంబాలకు సాయం చేయడానికి సహకరిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్వాలాయూత్ నాయకులు పుల్లంశెట్టి అజయ్, కస్పా ముకుందం, మునిగాల రాకేష్, ఆత్మకురి సతీష్, సయ్యద్ బాబా పాల్గొన్నారు.

మేడారంలో నిరంతర విద్యుత్ వెలుగులు

- విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు
- విధుల్లో 100మంది ఇంజినీర్లు, 530 మంది సిబ్బంది
- నార్త్‌జోన్ ఎన్పీడీసీఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి

నవతెలంగాణ- తాడ్వాయి

వచ్చె ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరుగు మేడారం మహాజాతరలో నిరంత విద్యుత్ అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలంగాణ స్టేట్ నార్తర్న్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్(టీఎస్ ఎన్పీడీసీఎల్) ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్(సి అండ్ ఎండి) కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మేడారంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. దేవాదాయశాఖ అధికారులు, పూజారులు ఆయనకు స్వాగతం పలికి గద్దెల వద్దకు తీసుకువెళ్లారు. గిరిజన సంప్రదాయం ప్రకారం పసుపు, కుంకుమ, బెల్లం, సారె, పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండోమెంట్ అధికారులు, పూజారులు శాలువాలు కప్పి సన్మానించి అమ్మవారి ప్రసాదం అందించారు. అనంతరం జాతర పరిసరాల్లో చేపట్టే పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గద్దెల ప్రాంగణం, ఆర్టీసీ బస్టాండ్, జంపన్న వాగు, చిలకలగుట్ట, తదితర మేడారం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతర పరిసరాల్లో 210 కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, 11కేవీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. విధుల్లో 100 మంది ఇంజినీర్లు, 530 మంది సిబ్బంది ఉంటారని తెలిపారు. మేడారం, కొత్తూరు సబ్ స్టేషన్లలో గతంలో 2ఏఎమ్ కెపాసిటీ ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవని వాటి స్థానంలో 8ఏఎమ్ కెపాసిటీ ట్రాన్స్ ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ల లోడ్ తెలుసుకునేలా జాతరలో వినియోగిస్తున్నామన్నారు. దీని వల్ల అంతరాయం కలుగకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారన్నారు. గతంలో కమలాపురం, ములుగులో ఉన్న 133కేవీ సబ్‌స్టేషన్ల ద్వారా విద్యుత్‌ను మేడారం జాతర కు వినియోగించేదన్నారు. ఇప్పుడు అలాంటి సమస్యలు రాకుండా గోవిందరావుపేట మండలం పస్రాలో 133కేవీ కొత్త సబ్‌స్టేషన్ ద్వారా విద్యుత్ సప్లై అందుతున్నట్లు తెలిపారు. మేడారం మహా జాతరకు మిగతా శాఖల కంటే ఇప్పటికే మేడారంలో 80శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. గత జాతరలో కంటే ఈసారి 2024 మహాజాతరకు అంతరాయంగా మెరుగైన విద్యుత్ సరఫరా అందిస్తున్నట్లు తెలిపారు. ఫ్లేన్ ఏరియాలో పనులు కొనసాగుతాయని, వరి పంటలు కోతలు పూర్తి కాగానే పూర్తిస్థాయిలో పనులు పూర్తవుతున్నట్లు స్పష్టం చేశారు. మహాజాతర సందర్భంగా సుమారు కోటీ యాభై లక్షల రూపాయల విద్యుత్ వినియోగం జరుగనుందని, పెరిగే అవకాశం కూడా ఉందన్నారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆయనవెంట నార్త్ జూన్ ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ (ప్రాజెక్ట్) మోహన్ రెడ్డి, సీజీఎం మోహన్ రావు, ఎస్ఈ మల్సూర్ నాయక్, డీఈ పులుసం నాగేశ్వర్ రావు, ఏడీ వేణుగోపాల్, ఏడీఈ లు ఏ స్వామి రెడ్డి, సుధాకర్, ఏఈ వేణుకుమార్, సబ్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్, విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







మహిళలను హత్య చేసిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ-మహాదేవపూర్

మహిళను హత్య చేసిన వ్యక్తిని మహాదేవపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకెళ్తే... మండలంలోని అంబటిపల్లి గ్రామానికి చెందిన పుట్ట నరసింహస్వామి అదే గ్రామానికి చెందిన నల్ల పద్మను హత్య చేసిన విషయంలో నిందితుడు పుట్ట నరసింహస్వామి పై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గురువారం మండలంలోని మేడిగడ్డ చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని అంబటిపల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న పత్తిపాక కోటేశ్వర్లుపై క్రమశిక్షణ చర్యగా గురువారం జిల్లా విద్యాధికారి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పాఠశాలలో విధుల్లోని నిర్లక్ష్యం వహించడం ప్రధాన ఉపాధ్యాయుడిని బ్లాక్ మెయిల్ చేయడంతో పాటు సిబ్బందిపై తప్పుడు ఆరోపణలు చేయడం అదే కాక ఎలాంటి తీర్మానాలు లేకుండా పాఠశాలకు సంబంధించిన కలప నిర్మాణ సామాగ్రిని విక్రయించడంతో ఎస్ఎంసి చైర్మన్ గ్రామస్తులు ఫిర్యాదు చేశాడని అన్నారు. గత సంవత్సరం 13-12-2022 నవతెలంగాణ పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు విచారించిన అధికారులు ఉపాధ్యాయుడు పత్తిపాక కోటేశ్వర్లును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



ఆర్టీఐ రక్షణ వేదిక క్యాలెండర్ -2024 ఆవిష్కరణ

పాల్గొన్న తహసీల్దార్ శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్‌రావు

అవినీతి నిర్మూలనకు ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని మండల తహశీల్దార్ పిప్పిరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్ల తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక 2024క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు అవినీతికి అడ్డుకట్ట వేసేందుకు సమాచార హక్కు చట్టం చట్టాన్ని ఆయుధంగా వినియోగించుకొని ప్రతి ఒక్కరూ అవినీతి నిర్మూలనకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అవినీతి అక్రమాలను ఎదుర్కొనేందుకు యువత, రైతులు, ప్రజలు సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని పేద ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందుకు నడవాలని అన్నారు. అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ మాట్లాడారు పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారితనం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చొప్పరి రాజయ్య, ప్రధాన కార్యదర్శి శేనిగల లక్ష్మన్, కార్యదర్శి బండి సుధాకర్, ఎస్‌ఓ శివ పాల్గొన్నారు.

మేడారం మహా జాతరకు పటిష్ట భద్రత.. సీసీ కెమెరాలు ఏర్పాటు

నవతెలంగాణ -తాడ్వాయి



వనదేవతలు సమ్మక్క సారలమ్మ మహా జాతర విజయవంతానికి పోలీ సులు శ్రీకారం చుట్టారు. సాధారణంగా పోలీస్ శాఖ పనితీరు మీదనే జాతర నిర్వహణ ఆధారపడి ఉంటుంది. లో భాగంగా గత రెండు రోజుల నుండి మేడారంలో గద్దెల ఆవరణలో, జంపన్న వాగు నుండి గద్దెలు, గద్దెల నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు సీసీ కెమెరాలు అమర్చున్నారు. లక్షల మంది వచ్చే చోట శాంతిభద్రల పర్యవేక్షణ కీలకం కాబట్టి ట్రాఫిక్ సమస్యతో గొడవలు దొంగతనాలు తదితర సమస్యలు జరగకుండా పరిష్కరించేందుకు పోలీసులు సాంకేతికతను వినియోగించుకుంటున్నారు. జంపన్న వాగు నుండి గద్దెలు, గద్దెల నుండి మేడారం ఆర్టీసీ బస్టాండ్ వరకు 70 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -తాడ్వాయి



మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ఇంద్రానగర్ పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కేశవరావు చేతుల మీదుగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షుడు పాపారావు ఆధ్వర్యంలో టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్‌ను గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కారం కోసం పోరాటంలో యూటీఎఫ్ ముందుంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెండింగ్‌లో ఉన్న మూడు కరువు భత్యంలు ప్రకటించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగిందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉపాధ్యాయుల బోధన చేయడంతో మంచి ఫలితాలు వస్తున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు చంద్రారెడ్డి, రవీందర్, స్వామి, రవికుమార్ పాయం కీర్తిమంతరావు, రజిత, రేణుక, శాలిని, తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటికి అయోధ్య అక్షింతలు పంపిణీ

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం నుండి అయోధ్య నుండి వచ్చిన అక్షింతలను శ్రీరామ భజన మండలి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ అక్షింతలను గ్రామంలో ప్రతి గడపగడపకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్, భజన భక్తులు బండారి శంకర్, బటిక స్వామి మాదాసు మొగిలి, రాజన్న మూల శ్రీనివాస్ గౌడ్, ఓల్లాల సుదర్శన్ గౌడ్ బూర రాజగోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభ వద్ద వైద్య శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబటిపెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ మస్సుక్ అలీ, ఏఎన్ఎంలు దుర్గ, శైలజ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



ఉత్తమ మహిళ పోలీస్ ఉద్యోగులకు అవార్డులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

సాయిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు పురస్కరించుకుని అల్ ఇండియా అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉత్తమ మహిళా పోలీస్ అవారులు ప్రదానం చేశారు. కాళేశ్వరం జోన్ మల్హర్ మండలంలో మహిళ పొలిస్‌శాఖ నుంచి చిగురు సుధారాణి,భూక్య రోజా,ఎన్ రమాదేవి, కన్నం శిరీష,ఎం సౌజన్య ఐదుగురు అవార్డులకు ఎంపికయ్యారు. గురువారం సొసైటీ జాతీయ అధ్యక్షురాలు వేముల జ్యోతి, రాష్ట్ర అధ్యక్షులు లింగమల్ల శంకర్,పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కె.వెంకటస్వామి,ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మన్ చేతులమీదుగా వారికి గోల్డ్ మెడల్స్, ప్రసంశ పత్రాలు, అవార్డులు అందజేసి సన్మానించారు. పూలే జీవిత చర్త్రిత గ్రంధం అందజేసినట్టు ఎంపిక కమిటీ సభ్యులు సీనియర్ జర్నలిస్ట్, జాతీయ మానవ హక్కుల మండలి మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్ తెలిపారు. మహానియురాలు సావిత్రీబాయి పూలే 194 జయంతిని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర్ చంద్ కల్యాణ మండపం జెండా చౌరస్తాలో ప్రశంస పత్రాలు, మెమెంటోలు అందజేసినట్లు తెలిపారు.

జంపన్న వాగులో మంచి నీటి ఊట

బావుల పూడిక తీత పనులు

నవతెలంగాణ- తాడ్వాయి

వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 నుండి 24 వరకు జరిగే మేడారం మహా జాతరకు వచ్చే భక్తులకు తాగునీటికి గాను జంపన్న వాగులోని మంచినీటి ఊటబావుల్లో పూడికతీత పనులు రెండు రోజుల నుండి ముమ్మరంగా సాగుతున్నాయి. బావుల్లో ఉన్న చెత్తాచెదారం, మురుగు నీరును మోటార్ల ద్వారా తొలగిస్తూ చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ వెంకట సతీష్ దగ్గర ఉండి పూర్తిగా పనులను నిర్వహిస్తున్నారు. మూడు బావులు రెండు రోజులలో పూర్తికానునట్లుతెలిపారు. తర్వాత మళ్లీ మూడు బావుల పూడిక తీత పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆయన వెంట ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నవీన్ ఉన్నారు.



ఈకేవైసి గడువు పొడిగింపు ?

- ఈ నెల ఆఖరు వరకు గడువు విధింపు
- నమోదు చేసుకోవాలంటున్న అధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

బోగస్ రేషన్ కార్డులు ఏరివేయాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన రేషన్ ఈకేవైసి నమోదు గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఈ మేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్త ర్వులు జారీ అయ్యాయి. గతేడాది సెప్టెంబర్ లో ఈ ప్రక్రియ ప్రారంభం కాగ డిసెంబర్ 31 వరకు గడువు విధించారు. అయితే మండలంలో ఈ ప్రక్రియ కొన సాగింది. గడువు ముగిసినప్పటికి పూర్తిస్థాయిలో కార్డుదారుల ఈకేవైసి కాకపోవడంతో ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది.



మండలంలో 78 శాతం పూర్తి....

దారిద్ర్య రేఖకు దిగువనున్న వారికి ప్రభుత్వం చౌక ధర దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఇందులో చాలామంది అనర్హులు ఉండడంతో పాటు మరణించిన, శాశ్వతంగా వలస వెళ్లినవారు కూడా బియ్యం తీసుకుంటున్నట్లుగా కేంద్రం గుర్తించింది.దీనికి చెక్ పెట్టాలనే ఈకెవైసి ప్రక్రియ చేపడుతోంది. గతేడాది సెప్టెంబర్ లో ఈ ప్రక్రియ ప్రారంభించించారు. డీలర్ల ద్వారా కార్డుల్లోని సభ్యులందరు ఈకెవైసి వివరాలు నమోదు చేశారు. డిసెంబర్ 31 నాటికి గడువు ముగిసే నాటికి మండల వ్యాప్తంగా 78 శాతం మాత్రమే పూర్తియింది.

మండలవ్యాప్తంగా...

రేషన్ దుకాణాలు	19
రేషన్ కార్డులు	8.800
కార్డుల్లో మొత్తం సభ్యులు	12,345
ఈకెవైసి పూర్తి చేసుకున్నారు	9,897

మొత్తంగా 78శాతం ఈకెవైసి పూరైంది.

అప్ డేషన్ లేకనే....

ఈకేవైసి ప్రక్రియ గడువులోగా రేషన్ కార్డు దారులు పూర్తి చేయలేకపోయారు. దీనికి కారణం లేకపోలేదు. చాలామందికి ఆధార్ కార్డు అప్ డెట్ లేకపోవడం వృద్దులు, చిన్నారుల ఐరిష్ వివరాలు రాకపోవడంతో నెమ్మదిగా సాగింది. డీలర్ల వద్దకు వెళ్లిన కార్డుదారుల్లోని కొంతమంది సభ్యుల ఆధార్ అప్ డేట్ లేకపోవడంతో సమస్య తలెత్తింది. దీంతో వారికి ఆధార్ అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. అలాంటి వారంతా ఆధార్ కేంద్రాలకు వెళ్లడంతో అక్కడ బారులు తీరుతున్నారు. గమనించిన ప్రభుత్వం ఈకేవైసి పెంచాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఈ నెల 31 వరకు రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని సూచించింది.గడువులోగా వివరాలు సమర్పించకుంటే రేషన్ సరుకులు దూరమయ్యే పరిస్థితి ఉంది.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కన్వీనర్ కె. సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

ములుగు జిల్లాలోని పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించడమే ముఖ్య ఉద్దేశంగా ములుగు జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల ప్రవేశాలకు నాలుగవ తరగతి పాసైన విద్యార్థుల నుంచి 5వ తరగతి ప్రవేశం కోసం ఆన్లైన్లో దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు ములుగు జిల్లా కన్వీనర్ కె. సుదర్శన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీ లోపు అర్హులైన విద్యార్థులు 100 రూపాయల రుసుము చెల్లించి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

భూపాలపల్లి టౌన్ : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఆన్ లైన్‌లో జనవరి 6వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని హసన్‌పర్తి సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ సుధాకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 11 న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. నాలుగో తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసి, జనరల్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు.. దరఖాస్తు చేసుకోవడానికి ఈ సంవత్సరం 4వ తరగతి చదువుతున్నట్లుగా ధ్రువీకరణ పత్రాన్ని గానీ, స్టడీ సర్టిఫికేట్ గాని అప్‌లోడ్ చేయాలని అన్నారు. పూర్తి వివరాలకు http://tgcet.cgg.gov.in వెబ్‌సైట్‌ని సంప్రదిం చాలని సూచించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేస్తాం : మంత్రి

నవతెలంగాణ-మహాదేవపూర్



బీఆర్ఎస్ నేతలు ఇంకా ఎవరు పాలించొద్దు అనే ధోరణిలో ఉన్నారని ఓటమి తర్వాత ప్రజల నాడీ అర్థం చేసుకుంటారని అనుకు న్నామని, కానీ వారి వ్యవహారం మాత్రం మారలేదని, 2014 నుండి 2023 వరకు బీఆర్ఎస్ పరిపాలన సాగిందని, కాంగ్రెస్ వచ్చి 30 రోజులు కాలేదని, అయినా బీఆర్ఎస్ ఓర్వలేక విష ప్రచారం చేస్తుందని , ప్రజలకు ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం మంత్రి మీడియాతో మాట్లాడారు. ఏడాది తర్వాత బీఆర్ఎస్ వాళ్ళు మమ్మల్ని ప్రశ్నిస్తే అర్థం ఉంటుందని అన్నారు. ముస్లిం రిసేర్వేషన్ ఇస్తామని.. అవినీతికి పాల్ప డితే కొడుకైనా.. బిడ్డనైన జైల్లో పెడతా అన్న కేసీఆర్ ఏం చేశారన్నారు. కేంద్రం నుండి రావాల్సిన ఐఐఎం, ఐటీఐఆర్ ఏమైందని ప్రశ్నించారు. ఎవరు 420.. ఎవరు డబుల్ 420 అనేది ప్రజలే భేరీజు వేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ కి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు లేక ఆవేదనతో మట్లాడుతున్నారన్నారు. ప్రజలు మా వైపు ఉన్నారని, 100 రోజుల్లో మేము ఇచ్చిన గ్యారంటీలు అమలు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.



పెండింగ్ మెస్ కాస్మోటిక్ చార్జీలు, డైట్ బిల్లులు విడుదల చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్ గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను కలిసి వినతిపత్రం అందజేశారు.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
హనుమకొండ
శుక్రవారం | జనవరి 05, 2024 | www.navatelangana.com

పోలీస్‌స్టేషన్లలో వయోవృద్ధుల సలహాకమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-మట్టెవాడ

సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు బాగున్నాయని తల్లిదండ్రులు వయోవద్ధుల చట్టంపై అవగాహన కల్పించడం అభినందనీయమని వరంగల్ ఎసిపి బోనాల కిషన్ అన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు వరంగల్ ఏసీపీని కలిసి మట్టెవాడ, ఇంతజారుగంజ్, మిల్స్ కాలనీ పోలీసుస్టేషన్‌లకు వచ్చే వద్ధుల సమస్యల పరిష్కారానికి గాను 2007 చట్టాన్ని అనుసరించి ప్రతి పోలీస్ స్టేషన్ నందు వయోవద్ధుల సలాహా కమిటీ నిర్మించాలని కమిటీల మెంబర్ల ఫైల్, చట్టం పుస్తకములను గురువారం ఏసీపీకి అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వరంగల్ అధ్యక్షులు కొండ్రెడ్డి మల్లారెడ్డి, కందుల గోవర్ధన్ ఉపాధ్యక్షులు జాయింట్ సెక్రెటరీ రాజేంద్రప్రసాద్, సలహాదారులు డి.రాజమౌళి పాల్గొన్నారు.

మంచు కురిసే వేళలో...

నవతెలంగాణ-శాయంపేట



ఇటీవల శీతాకాలంలో చలి తీవ్రత తగ్గినప్పటికీ ఉదయం వేళల్లో మాత్రం పొగ మంచు దట్టంగా వ్యాపిస్తుంది. ఉదయం 8 గంటలు అయినప్పటికీ పొగ మంచు వ్యాప్తి తగ్గకపోవడంతో ప్రధాన రహదారులపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. పొగ మంచు ప్రభావంతో ప్రజలు కూడా మంచు ప్రభావం తగ్గే వరకు రోడ్డుపైకి రావడం లేదు.

క్రికెట్ క్రీడలు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పరకాల

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కటుకూరి దేవేందర్‌రెడ్డి-స్రవంతి నాగారం సర్పంచ్ ల కుమారుడు కటుకూరి యశ్వంత్ సాయిరెడ్డి (వైయస్సార్) జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం పట్టణంలోని భూపాలపల్లి రోడ్ చింతల్ సమీపంలో క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు.

ఆలయ పునర్‌నిర్మాణానికి విరాళాల సేకరణ



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని గోపనపల్లిలో దూడల మల్లికార్జున స్వామి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా చౌటపల్లి సొసైటీ చైర్మన్, స్థానికులు గొర్రె దేవేందర్-లక్ష్మి దంపతులు మల్లిఖార్జున స్వామి ప్రతిష్ట విగ్రహాల కోసం రూ.1,50,016లు విరాళంగా అందిస్తామని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ సమక్షం లో ప్రకటించి ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజు కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా మహేష్, ఎంపిటిసి సూర రమేష్, ఉప సర్పంచ్ సూర అశోక్,వార్డు సభ్యులు రవీందర్, నాంపెల్లి సంపత్, బోయిని రమేష్, సూర రాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే అదిలాబాద్ జిల్లా గోసంపల్లికి చెందిన పస్తం నరేష్-కల్యాణి దంపతులు రూ.20016 లు విరాళంగా ఇచ్చినట్లు ఆలయ చైర్మన్ బెల్లం బాలరాజు తెలిపారు.

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రాయపర్తి



పీఆర్‌టీయూ 2024 క్యాలెండర్‌ను గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పిటిసి రంగు కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం పిఆర్టియు సంఘం ఎప్పుడు ముందుంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఈబి కార్యదర్శి గారె కష్ణమూర్తి, సంఘం నాయకులు అంజయ్య, రవీందర్, రఘు, స్వామి, ప్రవీణ్ రెడ్డి, ప్రభాకర్, దేవేందర్, శర్మ, యాకన్న, రోజారాణి, ప్రణీత, మమత, నవమణి, కోమల,స్వప్న, లక్ష్మి, స్వర్ణ , శోభ తదితరులు పాల్గొన్నారు.

చెరువు కాలువ బ్రిడ్జిని పున:పరిశీలించాలని వినతి

నవతెలంగాణ-పరకాల



మున్సిపాలిటీ పట్టణ పరిధిలోని 9వ వార్డులో దామెర చెరువు ప్రధాన కాలువకు బ్రిడ్జి నిర్మాణ పనులను పున పరిశీలించాలని స్థానిక వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి గురువారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఎన్నికల్లో చెప్పిందే చేసి చూపుతాం : ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేసి చూపుతామని అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగాపురం, గ్రామ పంచాయతీలో సర్పంచ్ తప్పెట రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనలో నిరుపేదలకు అందజేయాల్సిన రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేని టిఆర్ఎస్ పార్టీ.. 6 గ్యారంటీల పథకాలపై అవాకులు చవాకులు పేలడం దేనికని ప్రశ్నించారు. భూ కబ్జాలను బయటకు తీస్తామని ఎన్నికల సమయంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేసి ఎమ్మెల్యేకు పేరు వచ్చే విధంగా చూడాలని కోరారు.

పేదలకు నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీకి అవినాభావ సంబంధం ఉందని రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి సీఎంగా రేవంత్ రెడ్డిని దీవించారన్నారు. గతంలో దళిత బంధు, బీసీ బందు, మైనార్టీ బందులో కొందరు బిఆర్ఎస్ నాయకులు లబ్ధిదారుల నుండి డబ్బులు తీసుకొని ప్రజలను మోసం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బంధులను రద్దు చేసిందని డబ్బులు ఇచ్చినా వారు వారి వద్ద నుండి వసూలు చేసుకోవాలని సూచించారు. ఎవరైనా బెదిరింపులకు గురిచేసినా భయపడవద్దని ఇక్కడ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని భయపడాల్సిన అవసరం లేదన్నారు. అనంతరం ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మందయాకయ్య గౌడ్, మంచాల సదయ్య, నన్నే బోయిన రమేష్ యాదవ్, సర్పంచ్ సిద్ధన రమేష్, తోటి పావని రమేష్, లక్క విజయ్, రమేష్‌నాయుడు,అఖిల్,తహాశీల్దార్ ఫణికుమార్, ఏపీఎం ముక్కెర ఈశ్వర్, వివిధ శాఖల అధికారులు, ఆశ కార్య కర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలతో ఉపాధి కూలీలకు నష్టం

నవతెలంగాణ- హనుమకొండ



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఉపాధిహామీ పథకంలో చీటికిమాటికిఅనేకమార్పులుచేస్తూఉపాధికూలీలకుతీరనినష్టాన్నికలుగజేస్తువారిపొట్టలనుకొడుతున్నదని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు విమర్శించారు. ఉపాధి హామీ కూలీలకు పనుల కల్పనతో పాటు వేతనాల చెల్లింపులకు జాబ్ కార్డ్,ఆధార్ ,బ్యాంకు అకౌంట్ అనుసంధానంతో చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయం వల్ల దేశంలో కోట్లాదిమంది కూలీలకు తీరని నష్టం జరుగుతున్నదన్నారు. మన రాష్ట్రంలో 82లక్షల 23 వేల 310 మంది ఉపాధి కూలీలు ఉంటే 64 లక్షల 18 వేల 955 మందికి మాత్రమే అనుసంధానం జరిగిందని, వివిధ సాంకేతిక కారణాల తో 18,04,355 మందికి ఆధార్ అనుసంధానం కానందు నవీరంతా పనులను కోల్పోయే ప్రమాదం ఏర్పడింద న్నారు. ఉపాధి కూలీలకు సంవత్స రంలో 200 రోజులు పనులు కలిగించి రోజుకు రూ.600 లు కూలీ ఇవ్వాలని దేశవ్యా ప్తంగా ఆందోళనలు జరుగు తుంటే, కేంద్ర ప్రభుత్వం కూలీల సంఖ్య ను తగ్గించేందు కు క్రమక్రమేన ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు చేయడం దారుణమన్నారు. ఈనెల 28నుండి30 వరకు తమి ళనాడులోని చెన్నైలోజరగనున్న బికేఎంయు జాతీయసమితి సమావేశాల్లో ఉపాధిహామీ చట్టం పరిరక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని హెచ్చరించారు.

అస్తవ్యస్తంగా ప్రజాపాలన దరఖాస్తులు

దరఖాస్తుల కొరతతో ప్రజల ఇబ్బందులు - అయోమయంలో తెల్ల రేషన్‌కార్డు లేని పేదవారు

నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వం ఆరుగ్యారెంటీల అమలుకు ప్రవేశపెట్టిన ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్రమం అస్తవ్యస్తంగా తయారవుతుంది. గ్రామాల్లో దరఖాస్తుల కొరతతో ప్రజల ఇబ్బందులు మరోవైపు అయోమయంలో తెల్లరేషన్‌కార్డులేని పేదవారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమానికి డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు కావాలంటే ప్రజలు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తులు అందజేయాలని ప్రకటించింది. అయితే దరఖాస్తులతోపాటు ప్రతిలబ్ధిదారుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలు జతచేయాలని కోరింది.

అయోమయంలో తెల్ల రేషన్ కార్డు లేని పేదవారు

ఆరు గ్యారంటీలు కావాలంటే తప్పనిసరిగా తెల్ల రేషన్ కార్డు కావాలని ప్రభుత్వం ప్రకటించడంతో జిల్లాలో తెల్ల రేషన్‌కార్డు కోసం ఇప్పటికే దాదాపు 6వేల మంది దరఖాస్తు చేసుకున్నట్లు పౌరసరఫరాల అధికారి చెప్తున్నారు. దీంతో పాటు సంవత్సర కాలంగా తెల్ల రేషన్ కార్డు అప్లై చేయాలి అంటే మీసేవ సెంటర్లో ఆప్షన్ కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు. అంటే దాదాపు జిల్లాలో 10 వేలకు మందికి పైగా లబ్ధిదారులు తెల్ల రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నారు వారందరూ ఇప్పుడు ఆరు గ్యారంటీలకు అర్హులమా కాదా అని అయోమయంలో పడుతున్నారు.

కొత్త రేషన్ కార్డులు అనుమానమే?

ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రభుత్వ అధికారులు తెల్ల రేషన్ కార్డు మాత్రం ప్రత్యేకంగా ఎలాంటి ఆదేశాలు జారీ చేయలేదు. ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు ఇచ్చిన వారికి రశీదు ఇస్తున్నారు. కానీ తెల్ల రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎలాంటి రసీదు ఇవ్వడం లేదు. తెల్ల రేషన్ కార్డు కోసం ప్రత్యేకంగా ఇలాంటి దరఖాస్తులు కూడా ఇవ్వడం లేదు దీన్ని బట్టి మొక్కుబడిగా తెల్ల రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని అర్థమవుతుంది

దరఖాస్తుల కొరతతో ప్రజల ఇబ్బందులు..

ముఖ్యమంత్రి రేవంత్ తో పాటు మంత్రులు, అధికారులు దరఖాస్తులతో పాటు ప్రజలకు అన్ని ఏర్పాట్లు చేశామని పైకి చెబుతున్న క్షేత్రస్థాయిలో ప్రజాపాలన కార్యక్రమం అస్తవ్యస్తంగా తయారై ప్రజల్ని ఇబ్బందుల పాలు చేస్తుంది. దరఖాస్తుల కొరతతో ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గ్రామాల వారీగా లెక్కలు వేసి గ్రామాల్లో ఉన్న గృహాల సంఖ్య ఆధారంగా దరఖాస్తులను అధికారుల ద్వారా ప్రజా పాలనకు ముందే పంపించారు. కానీ అధికారులు అనుకున్నది ఒక్కటి క్షేత్రస్థాయిలో అవుతున్నదొకటి సహజంగా గ్రామాల్లో కుటుంబాల్లోని గహంలో ఒక కుటుంబం మాత్రమే ఉండదు. అన్న తమ్ముళ్ళతోపాటు రెండు మూడు కుటుంబాలు ఉంటాయి కానీ దరఖాస్తులు ఒకే కుటుంబానికి పంపడంతో మిగతా కుటుంబాలు దరఖాస్తులు లేకపోవటంతో అధికారులతో తీవ్రస్థాయిలో వాగ్వాదం చేస్తున్నారు. ఇదే అదనుగా కొందరు సిబ్బంది వంద రూపాయలకు ఒక అప్లికేషన్ అమ్ముతున్నారు.

దిలీప్ జన్మదిన సందర్భంగా రక్తదానం



నవతెలంగాణ-కాశిబుగ్గ

కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు కుమారుడు దిలీప్ రాజ్ జన్మదిన సందర్భంగా గురువారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకుడు పత్తి కుమార్ ఆధ్వర్యంలో బాలాజీనగర్ జంక్షన్‌లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య హాజరైన దిలీప్ రాజ్ కేక్‌కట్ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం చేపట్టే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాకేష్, అభిలాష్, ప్రశాంత్, సిలువేరు శ్రీధర్, కొల్లూరి డానియెల్, భరత్, పత్రి శంకర్, పత్తి రాజేష్, గూడూరు కష్ణ, మహమ్మద్ పాషా, యూసుఫ్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ మోటివేటర్ ఆర్ కళ్యాణి, ఇంటెర్న్ డా. సాయి వెంకట పవన్, డాక్టర్ విశ్వనాథ్, స్టాఫ్ నర్స్ ప్రేమలత, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు కుమారుడు కె ఆర్ దిలీప్ కుమార్ జన్మదిన సందర్భంగా గురువారం కాంగ్రెస్ నాయకురాలు తొర్రి పద్మ వడ్లకొండ ఎంపీటీసీ అత్తిరేవతి, పర్వతగిరి ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల మహిళా ఉపాధ్యక్షురాలు సావిత్రి తదితరులు ఎమ్మెల్యే నాగరాజు నివాసానికి వెళ్లి దిలీప్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.వారితో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

